వాసుదేవరావు, చలసాని

రంగా రాజకీయాలు

బెజవాడ, 1945

Record no. 107

Vāsudēvarāvu, Calasāni

Raṅgā rājakīyālu

Bejavāḍa, 1945

Record no. 107

Bibliographic Record Target

వాసుదేవరావు, చలసాని.
రంగా రాజకీయాలు / చలసాని వాసుదేవరావు. - బెజవాడ : ప్రజాశక్తి ప్రెస్, 1945.
(2), 53 p. ;16 cm.
Record no. 107

Vāsudēvarāvu, Calasāni.
Raṅgā rājakīyālu / Calasāni Vāsudēvarāvu. - Bejavāḍa : Prajāśakti Pres, 1945.
(2), 53 p. ;16 cm.
Record no. 107

# గా
# రాజకీయాలు

★

రచయిత

చలసాని వాసుదేవరావు

★

ప్రజాశక్తి కార్యాలయం

# తొలిపలుకు

రంగాగారు జైలునుండి విడుదలైనప్పటినుండి ఆంధ్ర రాజకీయ[ాల]లో ఒక గాలిదుమారాన్ని లేపాడు. కొత్తకొత్త రాజకీయార్థిక నినా[దాలు చేస్]తున్నాడు. పోటీ రైతుసంఘాలు స్థాపిస్తూ రైతుఉద్యమ ఐక్య[తను విచ్ఛి]న్నముగావిస్తున్నాడు. కమ్యూనిస్టులు జాతీయ విద్రోహులని, [జాతీ]యోద్యమాన్ని కమ్యూనిస్టులనుండి "రక్షించుతానని" ప్రగల్భాలు [పలుకు]తూ కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారానికి నాయకత్వం వహించాడు. కాంగ్రెసువాదులందరిని ఆకర్షించడానికి తీవ్ర ప్రయత్నం జేస్తు[న్నాడు]. [త]న అవకాశవాద కోర్కెలను యీడేర్చుకొనేందుకు జాతీయోద్యమ ఐక్యతను విచ్ఛిన్నం గావించడానికి గూడ వెనుదీయడంలేదు. కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టుల మధ్యవున్న అపోహలను అధికంజేస్తూ విభేదాలను పెంపొందించేందుకు తీవ్ర కృషిజేస్తున్నాడు. రంగాగారి రాజకీయాల గుట్టును ప్రతి దేశభక్తుడూ తెలిసికొని వాటిని సాగనివ్వకుండా చేయడానికి పూనుకోవాలి. అప్పుడే ఆంధ్ర రాజకీయరంగంలో ఐక్యత నెలకొల్పబడుతుంది; ప్రజాఉద్యమాలు, జాతీయోద్యమము, ముందుకు పోయే అవకాశమేర్పడుతుంది.

రంగాగారి విచ్ఛిన్న చర్యలగూర్చి, అవకాశవాద రాజకీయాలగూర్చి దేశభక్తులకు, ప్రజలకు స్పష్టంగాతెల్పేందుకే యీ పుస్తకం వ్రాయబడింది. 1923 నుండి రంగాగారు వివిధరంగులతో తన 'అపర్చ్యునిస్టు' రాజకీయాలను ఎలా కొనసాగించుకొంటూవచ్చిందీ యీ పుస్తకంలో తెలుపబడింది. ఒకదానికొకదానికి సంబంధంలేకుండా ప్రజాక్షేమానికి హానికరమైన నినాదాలిస్తూ ఆహారసమస్యను జయప్రదంగా పరిష్కరించడానికి యెలా అడ్డుపడుతోంది తెలుపబడింది. రంగాగారి రాజకీయాలగూర్చి దేశభక్తులందరూ తీవ్రంగా చర్చించి వాటి నిజస్వరూపాన్ని తెలుసుకొనేందుకు యీ పుస్తకాన్ని చదువుతారని ఆశిస్తున్నాను.

ఇట్లు,
రచయిత.

## విషయసూచిక

| విషయం | పేజీ |
|---|---|


# రంగాగారి రాజకీయాలు

●

## కాంగ్రెసు వ్యతిరేక చర్యలు

రంగాగారు యిగ్లండునుండి తిరిగివచ్చిన రోజులవి. 1923 వ సంవత్సరంలో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించాడు. ఆంధ్రదేశంలో వ్యవసాయకూలీ సంఘాలు, రైతుసంఘాలు స్థాపించడానికి ప్రారంభించాడు. వాటి అండతో ఒక స్వతంత్ర రాజకీయపార్టీని నెలకొల్పడానికి ఉద్దేశించాడు. దాని ప్రధానోద్దేశ్యం యెన్నికల్లో పాల్గొని 'కార్మిక కర్షకులకు శాసనసభల్లో తగిన ప్రాతినిధ్యం' సంపాదించడం అని ఆయన అప్పట్లో ప్రకటించుకున్నాడు. కాంగ్రెసుగాని, జస్టిస్‌పార్టీగాని, బ్రిటిష్ ప్రభుత్వంగాని రైతులకు, కూలీలకు మేలుచేసేవిగావనియు, భూస్వాములు, ధనవంతుల హక్కులను రక్షించడానికేర్పడ్డవేననియు, కార్మిక, కర్షకులనురక్షించే ఒక స్వతంత్రరాజకీయపార్టీని నెలకొల్పాలని ఆరోజుల్లో ఆయన ప్రయత్నించాడు. అలాంటిపార్టీయొక్క అవసరాన్నిగూర్చి రంగాగారు "రంగా అండు మార్క్సిజము" అనే పుస్తకంలో (పేజీ 2.) యిలా వ్రాసుకున్నాడు:

> "ఆంధ్రదేశంలో రంగాగారు వ్యవసాయకూలీ సంఘాలను, రైతుసంఘాలను స్థాపించడానికి (1923 లో) పూనుకున్నాడు. స్వరాజ్యపార్టీ (కాంగ్రెసు)తో గాని, జస్టిస్‌పార్టీతోగాని, ప్రజలు సంబంధం పెట్టుకోగూడదు; బ్రిటిష్ ప్రభుత్వంతో స్నేహంచేయగూడదు. ఎందుచేతనంటే, అవన్నీ భూస్వాములు, ధనికులకొంకే యేర్పడ్డాయి. అందుచేత ప్రజలు కిసాన్ మజ్‌దూర్ రాజ్యాన్ని సాధించడానికి ప్రత్యేకంగా ఒక స్వతంత్ర రాజకీయపార్టీని నిర్మించాలి. ఇలాంటి సలహాను రంగాగారు ఆరోజుల్లోనే (1923 లో) ప్రజలకు యివ్వడం ఆశాజనకమైన విషయం."

ఈవిధంగా రంగాగారు 1923 వ సంవత్సరంలో తాను కూలీ సంఘాలను, రైతుసంఘాలనుస్థాపించే వుద్దేశ్యమునుగూర్చి చెప్పుకున్నాడు. జస్టిస్‌పార్టీ, బ్రిటిష్ ప్రభుత్వములతో సంబంధం వుండగూడదనడమే

గాకుండా, కాంగ్రెసుతోగూడ ఆసంఘాలకు యెట్టిసంబంధముండగూడదన్నాడు. కాంగ్రెసుకుగూడ పోటీగా ఒక స్వతంత్ర రాజకీయపార్టీని నిర్మించాలన్నాడు. తాను నిర్మించే రైతుసంఘాలు, కూలీసంఘాలు కాంగ్రెసుతో సహకారంజేస్తూ, వాటివర్గహక్కులను కాపాడుకోవాలనిగాదు ఆయన వుద్దేశ్యం. కాంగ్రెసుతో సంబంధంలేకుండా, దానికి వ్యతిరేకంగా పనిజేస్తూ, ఒక స్వతంత్ర రాజకీయపక్షాన్ని నెలకొల్పడానికి వాటిని స్థాపించాడు. ఈవిధంగా రంగాగారి రాజకీయ జీవితం కాంగ్రెసుకు వ్యతిరేకంగానే ప్రారంభమైనది. అందుచేతనే, అప్పట్లో రంగాగారి చర్యలను కాంగ్రెసువాదులందరూ బాగా అనుమానంతో చూశారు; తరువాత అసలు రంగు బయటబడ్డతరువాత వ్యతిరేకించారుగూడాను. ఈవిషయాన్ని పైన వుదహరించిన "రంగా అండ్ మార్క్సిజము" అనే పుస్తకంలోనే (పేజీ 3.) వ్రాసుకున్నాడు:

"రైతు వుద్యమాభివృద్ధిని కాంగ్రెసు అరికట్టగల్గింది. గుంటూరు, కృష్ణాజిల్లాలలో రైతుసంఘాలను నెలకొల్పడానికి వారి (రంగా) కృషికి కాంగ్రెసు, జస్టిస్‌పార్టీ, ప్రభుత్వం విపరీతమైన అడ్డంకులు కల్గించినప్పటికీ, వ్యవసాయకూలీలు, రైతులు వాళ్ళ వాళ్ళ ప్రత్యేకసంఘాలు పెట్టుకోవలసిన అవసరాన్ని గుర్తించనప్పటికీ, రంగాగారు తన ప్రయత్నాన్ని పట్టుదలతో సాగించాడు"

రంగాగారు రైతుసంఘాలు, వ్యవసాయ కూలీసంఘాలు పెట్టడాన్ని అప్పటికి కాంగ్రెసువాదులు పూర్తిగా వ్యతిరేకించినట్లు పైదాన్నిబట్టి స్పష్టమౌతోంది. స్వతంత్ర రాజకీయ పార్టీని నిర్మించాలనడం, కాంగ్రెసుతో రైతులు, కూలీలు సంబంధం పెట్టుకోకూడదనడం, కాంగ్రెసు భూస్వాములకొరకు, ధనికులకొరకుమాత్రమే పనిజేస్తోందనడం, ఎన్నికల్లో కార్మిక, కర్షక ప్రతినిధులను నిలబెట్టాలనడం - యీ నినాదాలన్నిటిని రంగాగారి ఎలెక్షను యెత్తుగా కాంగ్రెసువాదులు భావించారు. కాంగ్రెస్ తరపున ఆయన శాసనసభ్యుడుగా (1923 లో శాసనసభలకు ఎన్నికలు జరిగాయి.) రావడానికి అవకాశం వుండదనే వుద్దేశంతో ఈ సంఘాలన్నిటిని ఆర్గనైజ్ చేస్తున్నాడని అనుమానించారు. అది సహజమే. కాంగ్రెసుకు పోటీగా ఒక రాజకీయ పక్షాన్ని లేవదీయాలన్నప్పుడు కాంగ్రెసువాదులు యెలా



వూరుకుంటారు? అందుచేతనే రంగాగారి కాంగ్రెసు వ్యతిరేక చర్యలను సాగనివ్వలేదు.

రంగాగారి చర్యలను అప్పట్లో కాంగ్రెసువాదులేగాకుండా రైతులుగూడ పూర్తిగా అనుమానంతో చూశారు. వ్యవసాయ కూలీలను రైతులపైకి రెచ్చగొడుతున్నాడనే భయం రైతులందరిలోను కలిగింది. రైతు-కూలీ సామరస్య సిద్ధాంతంపై వ్యవసాయకూలీ సంఘాలను నిర్మించడం గాదు అప్పట్లో రంగాగారి వుద్దేశ్యం. జస్టిస్‌పార్టీకి రైతుల్లో ప్రాబల్యం వుందిగాబట్టి, జస్టిస్‌పార్టీని యెన్నికల్లో పడగొట్టేమార్గం వ్యవసాయ కూలీలను రైతులపైకి యెగద్రోలడమేనని భావించాడు తద్వారా యెన్నికల్లో వ్యవసాయకూలీల ఓట్లు సంపాదించాలని ఆశించాడు. పాపం! ఆచార్యులవారికృషి యేటికి యెదురీత అయింది. రైతులందరూ తిరగబడ్డారు. వ్యవసాయకూలీ గూడ తగిన తోడ్పాటు యివ్వలేదు. అరాచక మార్గానబోయి రంగాగారి అవకాశవాదం కొరకు బలి అవుతారామరి? అంతటితో రంగా వ్యవసాయకూలీ సంఘాల నిర్మాణానికి తిలోదకాలు వదిలాడు. ఆ తరువాత 1932 లో వ్యవసాయకూలీ సంఘాలను కమ్యూనిస్టులు ఆర్గనైజ్‌చేస్తే వాటిపై దుష్ప్రచారం సాగించాడు. రైతులపై తిరుగుబాటు చేయించడానికి కూలిసంఘాలను కమ్యూనిస్టులు పెడుతున్నారని కమ్యూనిస్టులపై దుష్ప్రచారం లేవదీశాడు జస్టిస్, కాంగ్రెసు పార్టీలయెడల కూలీలలో వ్యతిరేకత కల్గించి, 1923 యెన్నికల్లో కూలీల ఓట్లను సంపాదించడానికి యెలా అవకాశవాదపంథా అవలంబించాడో, అలాగే వ్యవసాయకూలీ సంఘాలను కమ్యూనిస్టులు స్థాపించినప్పుడు రైతుల్లో వారికి వ్యతిరేక ప్రచారంజేసి, స్థానంలేకుండా జేద్దామని ఉద్దేశపడ్డాడు. కాని కమ్యూనిస్టులు రైతు-కూలీ సామరస్యాన్ని పెంపొందించుకుంటూ, అటు కూలీలలోను, యిటు రైతుల్లోను ప్రజాసేవజేసి, ఉభయుల మన్ననలకు పాత్రులయ్యారు. రైతు-కూలీ సంఘాలకు స్పర్ధలేకుండా అభివృద్ధిజేస్తున్నారు దీనితో రంగాగారి వ్యతిరేకత కట్టుబడింది. చప్పున ప్లేటు మార్చాడు. తాను గూడ వ్యవసాయ కూలీసంఘాలకు అనుకూలమనే ప్రకటించుకున్నాడు. 1937 లో "దక్షిణ భారత కార్మిక - కర్షక సమ్మేళనము" అనే నామకఃసంఘాన్ని స్థాపించాడు. నిజానికి యీ సంఘం వ్యవసాయకూలీ సంఘాలకు పోటీగా పనిజేసింది. వ్యవసాయకూలీ సంఘాలు ప్రత్యేకంగా వుండగా, వాటిల్లోనే చేరి పనిజేయకుండా, వాటికి పోటీగా పై సంఘాన్ని రంగాగారు నెలకొల్పారు.

## కాంగ్రెసువాదుల రాజీనామాలు-రంగాగారి అసెంబ్లీప్రవేశం

కాంగ్రెసు స్వాతంత్ర్య కోర్కెను ప్రభుత్వం తృణీకరించడంవలన కాంగ్రెసు పోరాటానికి తయారయ్యే రోజులవి. గాంధిగారు దండి సత్యాగ్రహానికి సన్నాహాలుచేస్తున్నారు. 1930 ఫిబ్రవరి 15వ తేదీలోపల స్వరాజ్యపార్టీతరపున ఎన్నుకోబడిన శాసన సభ్యులందరూ రాజీనామాలిచ్చి బైటకు రావాలని మోతీలాల్ నెహ్రూ పిలుపుయిచ్చారు. కాంగ్రెసు శాసనసభ్యులందరూ రాజీనామాలు పెట్టేస్తున్నారు. ఆసందర్భంలోనే మన టంగుటూరి ప్రకాశం పంతులుగారుగూడ తమ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. ఆంధ్ర కాంగ్రెసువాదులందరూ రానున్న సత్యాగ్రహోద్యమానికి తయారవుతున్నారు. ఇక మన ఆచార్యులవారి సన్నాహ మేమంటారా? ప్రకాశంగారు ఖాళీచేసిన స్థానాన్ని ఆక్రమించడానికి తయారయ్యారు. ఆ స్థానానికి బైఎలెక్షన్ వెంటనే వచ్చింది. దానికి నిలబడి శాసనసభలో ప్రవేశించాలనే తాపత్రయాన్ని తీర్చుకున్నారు. కాని పాపం పదవి రావడమే చూచుకున్నాడుగాని, తన పదవీ వ్యామోహాన్ని జాతీయవాదులు యెంత అసహ్యించుకున్నారో కానలేకపోయాడు! అవునులే! అవకాశవాదులకు ప్రజలేమనుకుంటున్నారోనని వుంటేగా! అవకాశం లభించినప్పుడల్లా అమురుకోవడమే ప్రధానం.

రంగాగారి అవకాశవాదం అంతటితో ఆగలేదు. 1930 వ సంవత్సరాంతానికి కేంద్రంలోను, రాష్ట్రాలలోను శాసనసభా యెన్నికలు వచ్చాయి. కాంగ్రెసు వ్యతిరేక ప్రభుత్వ జోహుకుములను శాసన సభలనిండా నింపి, తన ఆర్డినెన్సు పరిపాలనను ప్రజా ప్రతినిధుల పరిపాలనగా చలామణీగావించుకోడానికి, తద్వారా ప్రపంచ ప్రజలను మోసపుచ్చడానికి ప్రభుత్వం యీ యెత్తుయెత్తింది. ఈ యెత్తును భగ్నంచేయడానికి ప్రజలందరూ యెన్నికలను బహిష్కరించాలని, శాసనోల్లంఘనోద్యమాన్ని బలపర్చాలని, కాంగ్రెసు ఆదేశించింది. కాంగ్రెసువాదులెవరూ యెన్నికల్లో పాల్గొనలేదు. కాని మన ప్రొఫెసరుగారు వెనకేదో పొరపడినానని ఊరుకున్నాడా? ఈ అవకాశాన్నిగూడ పోగొట్టుకోవడం యెందుకనుకున్నాడు. కృష్ణా, ఉభయగోదావరి, గుంటూరు, నెల్లూరుజిల్లాల కేంద్రఅసెంబ్లీ నియోజకవర్గాల రెండు స్థానాలకుగూడ ఏది యెట్లావుంటుందో అని రెండు నామినేషన్లు వేశాడు. తీరా ఆఖరుకు కృష్ణా, ఉభయగోదావరిజిల్లాల నియోజకవర్గంలో తన



అభ్యర్థిత్వాన్ని హఠాత్తుగా ఉపసంహరించుకొన్నాడు. గుంటూరు, నెల్లూరు జిల్లాల నియోజకవర్గంలో నిలబడ్డాడు. కృష్ణా, గోదావరిజిల్లాలలో నిలబడడానికి ఆయనను ప్రోత్సహించిన మిత్రులందరకు రంగాగారిచర్య ఆశ్చర్యం, అసహ్యం గల్గించింది. తన అభ్యర్థిత్వాన్ని బలపర్చిన మిత్రులెవ్వరితోనూ సంప్రదించకుండానే, ఇలా ఉపసంహరించుకోవడంలో ఒక రహస్యంఉంది. ఆ నియోజకవర్గంలో జస్టిస్‌పార్టీ తరపున నిలబడ్డ మోతే నరసింహారావుగారికి వీరికి మధ్య ఏదో కుంభకోణం జరిగింది. లేకపోతే తాను గెలవడానికి హెచ్చు అవకాశాలున్న ఆ నియోజకవర్గాన్ని వదలిపెట్టి, గెలవడానికి అవకాశంలేని గుంటూరు, నెల్లూరు జిల్లాల నియోజకవర్గానికి వెళ్ళడానికి యెందుకు అంగీకరించుతాడు? ఆచార్యులవారికే ఆ చిదంబరరహస్యం తెలియాలి.

## లండను ప్రయాణం

అసెంబ్లీ యెన్నికలలో రంగాగారు ఓడిపోయాడు. తాను నిలబడ్డ నియోజకవర్గంలో గోవిందరెడ్డిగెలిచాడు. దానితో అసెంబ్లీస్థానంపోయింది. పైగా కాంగ్రెసు ఆదేశానికి వ్యతిరేకంగా యెన్నికల్లో పాల్గొనడంవలన, కాంగ్రెసువ్యతిరేకిఅనే అపఖ్యాతివచ్చింది. అయితేఆమచ్చను పోగొట్టుకోడానికి ప్రయత్నించాలిగామరి! ఆచార్యులవారికి ఉపాయాలకు తక్కువేమీలేదు. 1930 వ సంవత్సరంలో ప్రభుత్వం లండనులో భారత భావి రాజ్యాంగాన్ని నిర్ణయించడానికి ప్రథమ రౌండుటేబిల్ సమావేశం జరుపుతోంది. కాంగ్రెసు శాసనోల్లంఘనోద్యమములో వుండుటవలన దాన్ని బహిష్కరించింది. జాతీయవాదులెవరినీ ప్రభుత్వ ఆహ్వానాలను అందుకోవద్దన్నది. రంగాగారు సమయం కనిపెట్టారు; లండనుబోయి కాంగ్రెసుపై ప్రభుత్వం గావించే దుష్ప్రచారాన్ని యెదుర్కొని, కాంగ్రెసు కోర్కెలను బ్రిటిష్ ప్రజలకు విశదపర్చాలని నిర్ణయించుకొన్నారు. తద్వారా పాపపరిహారం అవుతుందని తలచాడు. 'కాంగ్రెసును వ్యతిరేకించాడ'ని తనకువచ్చిన మచ్చ పోతుందని ఆశించాడు. ఏవుద్దేశ్యంతో చేసినా అప్పట్లో కాంగ్రెసు కోర్కెలగూర్చి లండనులో ప్రచారంచేశాడు. తరువాత భారతదేశానికి తిరిగివచ్చి రీసెటిల్మెంటు పన్నులరద్దు ఆందోళనలో అరెస్టుగాబడి, జైలుకు వెళ్ళాడు.

# యుద్ధానికిపూర్వం రంగాగారి రాజకీయాలు

## కాంగ్రెసు సోషలిస్టు పార్టీనుండి రాజీనామా

1930 - 33 సంవత్సరాలలో కాంగ్రెసు సాగించిన శాసనోల్లంఘ నోద్యమముద్వారా జైళ్ళకు వెళ్ళిన కాంగ్రెసువర్కర్లలో చాలమందికి సోషలిస్టు భావాలు యేర్పడ్డాయి. బైటకు వచ్చిన తరువాత కాంగ్రెసులో సోషలిస్టుపార్టీని యేర్పరచడానికి 1934 లో దేశమంతటా ప్రయత్నాలు జరిగాయి. ఆ సమయంలోనే మన ఆంధ్రదేశంలోగూడ కాంగ్రెసు సోష లిస్టుపార్టీని యేర్పరచడానికి కృషి జరిగింది. ప్రయత్నించిన ముఖ్యులలో రంగాగారు ఒకరు. ఆంధ్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీకి 1934 లో ఆయన అధ్యక్షుడుగాగూడ వున్నాడు. కాని ఒక సంవత్సరంపాటైనా ఆయన సోషలిస్టుపార్టీలో వుండలేకపోయాడు. అవకాశవాదం ఆయనలో జీర్ణించి వుండటమే అందుకు కారణం.

కాంగ్రెసు వర్కర్లందరిలో అప్పుడు సోషలిస్టు భావాలు, అతివాద భావాలు బాగా వ్యాపించాయి. వారందరితోడ్పాటు పొందాలంటే సోషలిస్టు బురఖా తగిలించుకోవాలి. సోషలిస్టుపార్టీలో వుండి నాయకుడుగా వుంటే యెందుకైనా పనికొస్తుంది. కాంగ్రెసు కమిటీలలో వున్నతపదవులలో వుండడానికేమి, అసెంబ్లీ సభ్యత్వం సంపాదించడానికేమి - అన్నిటికీ కాంగ్రెసువర్కర్ల తోడ్పాటువుంటేనేగా సాధ్యమయ్యేది? ఆ విధంగా కాంగ్రెసు సోషలిస్టుపార్టీకి అధ్యక్షుడయ్యాడు.

కాని కథ అడ్డుతిరిగింది. అదేమంటే: కాంగ్రెసు శాసనోల్లంఘ నాన్నిఆపివేసి, పార్లమెంటరీ కార్యక్రమాన్ని సాగించడానికి 1934 మేనెలలో జరిగిన పాట్నా అ. భా. కా. కమిటీ సమావేశంలో తీర్మానించబడింది. ఢిల్లీ కేంద్ర శాసనసభలకు జరుపబడే యెన్నికల్లో పాల్గొనాలని తీర్మానించ బడింది. ప్రభుత్వంతో శాసనసభల్లోగూడ పోరాటం సాగించాలని తీర్మా నించింది. కాంగ్రెసు యెన్నికల్లో పాల్గొంటానికి కాంగ్రెసు సోషలిస్టుపార్టీ అప్పట్లో వ్యతిరేకించింది. బానిస రాజ్యాంగ చట్టాన్ని అమల్లోకి రానీయ కుండా రైతు, కూలీ సంఘాల తోడ్పాటుతో ప్రజాపోరాటాన్ని కాంగ్రెసు నడపాలని ప్రకటించింది. కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సభ్యులెవ్వరూ పార్ల



మెంటరీ కార్యక్రమంలో పాల్గొనకుండా, ప్రజా పోరాటం తీసుకురావడానికి కృషిజేయాలని శాసించింది.

కాంగ్రెసు సోషలిస్టుపార్టీ యొక్క యీ తీర్మానం రంగాగారికి రుచించలేదు. తాను ఎన్నికల్లో పాల్గొని అసెంబ్లీ సభ్యత్వం సంపాదించ డానికి ఆతీర్మానం అడ్డొచ్చింది. అందుచేత తన అధ్యక్షపదవికీ, కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ సభ్యత్వానికీ రాజీనామా పెట్టేశాడు. ఒకవేళ ఆ తీర్మానం సరియైనది కాదనుకుంటే దాన్ని మార్పించడానికి సోషలిస్టుపార్టీలోనేవుండి ప్రయత్నించాలి. తనమార్గం యెలా సరియైనదో పార్టీ సామాన్య సభ్యులలో ప్రచారంజేసి, నాయకుల నిర్ణయాన్ని మార్పించడానికి తీవ్రకృషిజేయాలి. అదేమీచేయకుండానే, తీర్మానంప్రకటించగానే రాజీనామా పెట్టడంయెందుకు? ఆ తీర్మానం అయినతరువాత సోషలిస్టుపార్టీలోనే వుంటే పార్లమెంటరీ కార్యక్రమములో తనకు లభించే 'ఛాన్సులు' యెచ్చట జారిపోతాయో అనే భయం తప్ప మరేమిటంటారు? అవకాశవాదులకు ఎట్లు 'ఛాన్సు' మొగ్గుగా వుంటే అటే పోతూవుండడం సాంప్రదాయం. ఆచార్యులవారు మాత్రం దాన్ని యెలా విస్మరించుతారు?

## కాంగ్రెసుకు పోటీగా రైతుసంఘాలు

రంగాగారు కాంగ్రెసులోకిరాకపూర్వం అనగా 1923 నుండి 1929వ సంవత్సరం వరకు కాంగ్రెసుకు వ్యతిరేకంగా గావించిన చర్యలను యింత వరకు చూశాం. ఆయన కాంగ్రెసుకు పోటీగా రైతుసంఘాలు స్థాపించ డానికి యెలా ప్రయత్నించిందీ తెలుసుకున్నాం. 1929 వరకు రైతు సంఘాలు కాంగ్రెసుకు పోటీగానే కొంతవరకు వ్యవహరించాయని రంగా గారే యిటీవల గాంధీజీముందు అంగీకరించాడు. ఆ తరువాత రైతు సంఘాలు కాంగ్రెసునే అనుసరిస్తూ తోడ్పడుతున్నాయని, ఆగస్టు వుద్య మానంతరం కమ్యూనిస్టులు వాటిని ఆక్రమించి కాంగ్రెసు వ్యతిరేకపంథా పట్టిస్తున్నారని, మరల కాంగ్రెసుకు అండగావుండే 'కిసాన్ కాంగ్రెసు'ను స్థాపించాల్సిన అవసరముందని, అందుకు ఆశీర్వాదం యివ్వాలని గాంధీజీని కోరాడు.

కాని యిది యెంతమాత్రం నిజంగాదు. 1929 తరువాతగూడ రంగాగార్కి పూర్వపు వాసనపోలేదు. 1929 కి పూర్వంవున్న కాంగ్రెసును బహిరంగంగా వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం వారికి పోయింది. ఎందుచేత

నంటే అది సాధ్యంకాదుగాబట్టి రైతుసంఘాలబలంతో కాంగ్రెసును ఆక్రమించుకోడానికి ఆయన ప్రయత్నం చేశాడు. కాంగ్రెసు బస్తీ ప్రజలతో నిండివుందనియు, గ్రామీణులకు దానిలో పలుకుబడిలేదనియు, అందుకుగాను గ్రామీణులు రైతుసంఘాలనుస్థాపించి కాంగ్రెసును వశపర్చుకోవలెననియూ ప్రచారంజేస్తుండేవాడు. రైతుసంఘాలు కాంగ్రెసును వశపర్చుకోడానికి, కాంగ్రెసు నాయకత్వమును లాక్కోడానికి స్థాపించబడాలని ఆయన దృష్టిలో వుండేది. రైతుసంఘం, ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు, యువజన, విద్యార్థిసంఘాలు మున్నగు సామ్రాజ్యవాద వ్యతిరేకసంఘాలన్నీ కలిసి స్వాతంత్ర్య సంపాదనకై పోరాడే ఐక్యసంఘటనగా కాంగ్రెసు సంస్థను నిర్మించాలని ఆయన దీక్షగాదు కమ్యూనిస్టులు, రైతుసంఘ ప్రజాసేవకులు ఆదృక్పథంతో పనిజేస్తుంటే, కాంగ్రెసును ఆక్రమించుకొని తన అవకాశవాదాన్ని కాంగ్రెసుద్వారా యీడేర్చుకోడానికై రైతుసంఘాలను ఉపయోగించుకోవాలని రంగాగారు ఆతురత చూపెట్టాడు. కాని, రంగాగారి అవకాశవాదాన్ని రైతువుద్యమము యెన్నడూ అంగీకరించలేదు కాంగ్రెసును ఆక్రమించుకోడానికి రైతుసంఘాలను స్థాపించాలనే కోర్కెను 1929 లోనే వదిలేశానని అన్న రంగాగారు 1938 లో ఏమి వ్రాశాడో చూడండి :

"మనం యీనాటి కాంగ్రెసు నాయకులను తీసివేసి, క్రొత్తవారిని చేర్చనిదే ప్రోగ్రాముయొక్క, సిద్ధాంతాలయొక్క మూలమును మార్చనిదే, కాంగ్రెసు మంత్రివర్గాలు మనకు పూర్తిగా మేలుచేస్తాయనుకోవడం పొరపాటు. మనం యెల్లప్పుడూ ప్రజలతోకలసివుంటూ, వారిలో విప్లవోత్సాహాన్ని, రాజకీయ సామర్థ్యాన్ని పెంపొందిస్తూ, దానితోపాటు కాంగ్రెసు కమిటీలను ఆక్రమించుకొనుటకు ప్రయత్నించుటద్వారానే మనం దీనిని సాధించగలం. కాంగ్రెసు కమిటీలలోని యిప్పటి కార్యనిర్వాహకులు, వర్గచైతన్యంపొందిన రైతులు కాంగ్రెసులోని కీలకస్థానాలను సంపాదించకుండా వుండడానికై చేయవలసినదంతా చేస్తున్నారు. కాబట్టి, కాంగ్రెసు నాయకత్వంపైనా, ప్రోగ్రాము, పాలసీలపైనా పలుకుబడిని ప్రసరింపజేయడానికై యితర మార్గాలను మనం పట్టుదలతో అనుసరించాలి." అని "రైతులు - కాంగ్రెసు" అన్న పుస్తకం 30 వ పేజీలో వ్రాశాడు. 'ఇతర మార్గాలను మనం పట్టుదలతో అనుసరించాలి.' అని రంగాగారు 1938 వ సంవత్సరంలో అన్న దానికి అర్థం కాంగ్రెసు కమిటీలను రైతుసంఘాల



బలంతో స్వాధీనంజేసుకోవాలనిగాకమరేమిటి? ఈకాలంలో అనగా 1929 లోనే ఆయనకు ఆ దృక్పథం పోయిందంటే నమ్మేదెవరు ? అలా చెప్పడం గాంధీజీని, ప్రజలను మోసగింపచూడడంతప్ప మరేమీగాదు.

రైతుసంఘాలను స్థాపించుటలో రంగాగారు పైవిధమైన కాంగ్రెసు వ్యతిరేకపంథాను అనుసరిస్తే, అఖిలభారత రైతువుద్యమము, దాని శాఖగా అభివృద్ధిపొందిన ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం, యే మార్గం త్రొక్కాయో చూద్దాం. 1935 నుండి అఖిల భారత కిసాన్‌సభ, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం స్వతంత్ర వర్గసంస్థలుగా అభివృద్ధి అవుతూ, జాతీయోద్యమానికి, కాంగ్రెసు మహాసంస్థకూ యెంతో బలాన్ని చేకూర్చాయి. కాంగ్రెసును ఆక్రమించుకోవాలని, దానితో పోటీపడాలనే రంగాగారి అవకాశవాదాన్ని ఎన్నడూ అంగీకరించలేదు. జాతీయోద్యమాన్ని బలపర్చుతూ, స్వాతంత్ర్యం వైపుకు ప్రయాణం చేస్తూవుండడము ప్రతి వర్గసంస్థా, ప్రజాసంస్థయొక్క ఆశయాలు. స్వాతంత్ర్యంకొరకు కృషిచేసే కాంగ్రెసు సంస్థను బలహీనపర్చుటగాని, దానికి ప్రత్యామ్నాయంగా మరొక సంస్థను బలపర్చుటగాని, రైతుసంఘాలు ఆశయంగా పెట్టుకోలేదు. కాంగ్రెసు సాగించే స్వాతంత్ర్య పోరాటంలో రైతాంగము విరివిగా, చైతన్య సహితంగా, పాల్గొనేటట్లు చేస్తూ, కాంగ్రెసు మహాసంస్థ స్వాతంత్ర్యవేదికను విస్తృతమొనర్చి, బలిష్ఠమైన సంస్థగా జేయడానికి రైతు వుద్యమము కృషిచేస్తూవస్తోంది. రైతుసంఘాలద్వారా రైతులు తాము నిత్యం ఎదుర్కోవలసిన జమీందారుల, భూస్వాముల, ఈనాందారుల, దొంగవ్యాపారుల, ప్రభుత్వ నిరంకుశాధికారుల బారినుండి తప్పించుకోడానికి విధివిరామం లేని పోరాటాలు జరుపుతూవచ్చింది. ఈ పోరాటాలలో కాంగ్రెసు సంస్థయొక్క సహకారాన్ని అపేక్షించి, కాంగ్రెసు రైతుసంఘాలమధ్య సహకారాన్ని పెంపొందించింది. రైతు వుద్యమము తన నిత్య పోరాటాలద్వారా రైతులను మేల్కొల్పి, తమ కష్టాలను తొలగించుకోడానికి కాంగ్రెస్ సాగించే జాతీయోద్యమంలో విరివిగా పాల్గొనాలనే రాజకీయ చైతన్యం కలుగజేసింది. కాంగ్రెసు మహాసంస్థను, జాతీయోద్యమాన్ని, యెన్నోరెట్లు బలిష్ఠమొనర్చింది. దేశస్వాతంత్ర్య సంపాదనయొక్క అవసరాన్ని రైతులు గుర్తించేటట్లు రైతువుద్యమము చేయగల్గింది. రైతులు తమ యిబ్బందులకొరకు సాగించుతూ వుండే పోరాటాలను కాంగ్రెసు మహాసంస్థ బలపర్చినప్పుడే రైతాంగమంతా జాతీయోద్యమమువైపుకు ఆకర్షింపబడి, చైతన్యంతో, దీక్షతో,

స్వాతంత్ర్యంకొరకు కృషిజేస్తారని కాంగ్రెసువాదులు గ్రహించేటట్లు చేయగల్గింది. తత్ఫలితంగా రైతుసంఘాలు, తదితర ప్రజాసంఘాలు, కాంగ్రెస్ సంఘాలు పోటీలేకుండా పరస్పర సహకారంతో కృషిజేస్తూ, కాంగ్రెసు మహాసంస్థ స్వాతంత్ర్యంకోరే అన్నివర్గాల, పక్షాల, ఐక్యసంఘటనగా చాల వరకు తయారైంది. జాతీయోద్యమము బాగా బలపడింది. దానితో కాంగ్రెసు మహాసంస్థ విరివిగా పెంపొందింది.

కాంగ్రెసును స్వాతంత్ర్యకాముల దరి ఐక్యసంఘటనగా తయారుచేయడానికి రైతువుద్యమము పనిజేసింది. రంగాగారివలె కాంగ్రెసు కమిటీలను రైతుసంఘాలబలంతో ఆక్రమించుకుని, కాంగ్రెసునాయకుల నాయకత్వాన్ని పూర్తిగా ఊడగొట్టి, దానిస్థానే రైతుసంఘ నాయకులకు కాంగ్రెసు నాయకత్వముయొక్క పట్టాన్ని గట్టడానికి ఉద్దేశించలేదు. రంగాగారి అవకాశవాదమే నెగ్గివుంటే, యుద్ధానికిపూర్వం జాతీయరంగంలో ప్రజాసంఘాలకు, కాంగ్రెసుకు మధ్య సాధించబడిన ఐక్యత యేర్పడేదేగాదు. జాతీయోద్యమములో, చీలికలేర్పడి స్వాతంత్రోద్యమం దానితోపాటు కాంగ్రెసు, ప్రజాసంఘాలు విచ్ఛిన్నమయ్యేవి. రంగాగారివంటి అవకాశవాదులకు పదవీ వ్యామోహం తీర్చుకోడానికి అవకాశందొరకేదేమోగాని, స్వాతంత్ర్యకాములందరికీ తీరని హానిగల్గేది. అదృష్టవశాత్తు రంగాగారి అవకాశవాదాన్ని రైతువుద్యమము సాగనివ్వలేదు.

## ఫార్వర్డుబ్లాక్‌తో సంబంధం

త్రిపురీకాంగ్రెసు అనంతరం సుభాస్‌బోస్ ఫార్వర్డుబ్లాక్‌ను యేర్పరచినప్పుడు రంగాగారు దాన్ని బలపర్చాడు తన బృందాన్నంతా అందులో జేర్చాడు. రైతుసంఘాలబలంతో కాంగ్రెసు కమిటీలను ఆక్రమించుకోవాలనే అవకాశవాద దృక్పథమే యిందుకు ప్రబలకారణం. నూతన కాంగ్రెసు నాయకత్వాన్ని నిర్మించడానికి సుభాస్‌బోస్ ప్రయత్నంగావించేటప్పుడు నాయకత్వంలో భాగం పంచుకోవడానికి తానెందుకు వెనకబడాలనుకున్నాడు. ఫార్వర్డుబ్లాక్‌లో తగినస్థానం సంపాదించితే, నూతన కాంగ్రెసు నాయకత్వంలో తృప్తికరమైన భాగం లభిస్తుందని ఉబలాటపడ్డాడు. తన బృందాన్నంతా ఫార్వర్డుబ్లాక్‌లో జేర్చి, తానుమాత్రం జేరకుండా రెండు పడవలపైనా కాళ్ళు పెట్టుకుని కూర్చున్నాడు. అవకాశవాదులెప్పుడూ రెండు పడవలమీద కాళ్లు పెట్టుకుని కూర్చుంటారు. ఏ పడవ సాగితే దానిమీద



ప్రయాణం కడతారు. రంగాగారిదిగూడ అదేపంథా. తన బృందమంతా ఫార్వర్డుబ్లాక్‌లో; తాను కాంగ్రెసులో. కాంగ్రెసు తనపై డిసిప్లినరీ చర్య గైకొనకుండా వుండాలి; తనకు కాంగ్రెసు ముద్ర చెడకుండా వుండాలి; ఫార్వర్డుబ్లాక్‌లో వచ్చే లాభాన్ని పొందాలి. అందుకు దాంట్లో తనబలగం అంతా వుండాలి.

ఫార్వర్డుబ్లాక్ కాంగ్రెసులో ఐక్యతను విచ్ఛిన్నంచేయడానికి ప్రయత్నించే రోజుల్లో, రంగా తన చిరకాలఅభీష్టాన్ని (కాంగ్రెసును ఆక్రమించుకోవాలన్న కోర్కె) తీర్చుకోడానికి ప్రయత్నించాడు. అప్పట్లో అతివాదులందరూ ఫార్వర్డుబ్లాక్‌గావించే విచ్ఛిన్నచర్యలను ఖండిస్తూ, కాంగ్రెసులోని ఐక్యతను విచ్ఛిన్నంగాకుండా ప్రయత్నిస్తూంటే, రంగా తన అవకాశవాదాన్ని సాగించుకోడానికి ఫార్వర్డుబ్లాక్‌తో లీనమైపోయాడు. ఫార్వర్డుబ్లాక్ తరపున గావించిన విచ్ఛిన్న చర్యలన్నిటికి తాళంవేశాడు. ముఖ్యంగా రాంఘర్ కాంగ్రెస్ సమావేశ సమయంలో దానికి పోటీగా సుభాస్‌బోస్ ఆర్గనైజ్‌చేసిన 'రాజీ వ్యతిరేక' మహాసభలో పాల్గొన్నాడు. దాని తీర్మానాలన్నిటిని బలపర్చాడు. 'రైతు - కూలీ ప్రజారాజ్యం' అనే పుస్తకంలో రంగాగారు యిలా వ్రాశాడు:

"యుద్ధం ప్రారంభమైన రోజులలో కాంగ్రెసు రాజీబేరాలకు పరుగులిడుటను నిలిపివేయ సంకల్పించి, రాంఘర్‌లో రాజీవ్యతిరేక మహాసభను సుభాష్‌బాబు జరిపితే, అందు కమ్యూనిస్టులు పాల్గొనలేదు. వామపక్షాలన్నింటి నాయకత్వాన ప్రజావుద్యమాన్ని సాగించాలని సుభాష్‌బాబు అంటే 'కాంగ్రెసు ఒక్కటే జాతీయోద్యమాన్ని సాగించగల సంస్థ' అంటూ (కమ్యూనిస్టులు) ప్రతిఘటించారు." (పేజీ 59.)

దేశ వ్యాపితమైన ప్రజా వుద్యమముగా అభివృద్ధి కావాలంటే కాంగ్రెసు మహాసంస్థ ద్వారానే అది సాధ్యమౌతుందని అప్పటి అతివాదులందరూ (రంగా, ఫార్వర్డు బ్లాక్ తప్ప) అంగీకరించిన విషయమే. అందుచేత అతివాదులందరూ కాంగ్రెసు నాయకత్వంక్రింద దేశవ్యాపిత ప్రజాపోరాటం సాగింపబడాలని ఆందోళన గావించారు. కాని సుభాష్‌బోస్ 'ఆపర్చ్యునిస్టు' దృక్పథంతో వామపక్షాలన్నింటి నాయకత్వంక్రింద ప్రజావుద్యమాన్ని సాగించాలని మోగించిన డబ్బాను మరొక 'ఆపర్చ్యునిస్టు' అయిన రంగా తగిలించుకుని తిరిగాడు. తన కళ్ళయెదుట జరిగే స్థానిక

కిసాన్ పోరాటాల్లో పాల్గొని వాటిని దేశవ్యాపిత పోరాటాలుగా అభివృద్ధి చేయడానికి తప్పించుకుని, దేశవ్యాపిత రాజకీయ పోరాటాన్ని సాగించాలని డబ్బా కొట్టుకోవడం 'అపర్ట్యునిజం'గాక మరేమిటి? స్థానిక పోరాటాలు ఆర్థిక పోరాటాలట; వీటితోనే కూర్చుంటే కిసాన్‌సభకు రాజకీయ నాయకత్వం పోతుందట; అందుచేత కాంగ్రెసుకంటె ముందు రాజకీయ పోరాటాన్ని కిసాన్‌సభ ప్రారంభిస్తే, రాజకీయ నాయకత్వం కిసాన్‌సభచేతుల్లోకి వస్తుందట. ఆవిధంగా కాంగ్రెసు నాయకత్వం చేతుల్లోనుండి రాజకీయ నాయకత్వం కిసాన్‌సభ లాక్కోగలుగుతుందట. ఇదీ రంగాగారి సిద్ధాంతం.

## ప్రజాపోరాటాలు : రంగాగారి ధోరణి

అసలు సత్యం: రంగాగారికి ప్రజలు ముందుకు చొరవతీసుక రావడం అంటే భయం. ఈ ధోరణి మునగాల, కాళీపట్నం రైతుపోరాటాలలో పూర్తిగ బయటపడింది. మునగాల రైతులు తమ కష్టాలను పోగొట్టుకోడానికి అన్ని ప్రయత్నాలుచేసి, కడకు జమీందారు అక్రమంగా ఆక్రమించుకున్న పొలాలను తామేముందుకువచ్చి తిరిగి స్వాధీనపర్చుకొని, దున్నసాగారు. పోలీసులు అరెస్టులు, లాఠీచార్జీలు ఆరంభించారు. ఈ పోరాటం ముమ్మరంగా సాగుతున్నప్పుడు రంగాగారు మునగాలకువెళ్ళి, అచ్చటి రైతుపోరాటాన్ని నడుపుతూఉన్న రైతునాయకులను తొందరపడి పోరాటాలు తెస్తున్నారని నిందించాడు. పోరాటాన్ని ఆపుచేయమని ఒత్తిడి తెచ్చాడు. అంతేగాక, ఏ స్థానిక రైతుసంఘంకూడ, రాష్ట్ర రైతుసంఘపు అనుమతిలేనిదే ఎట్టి రైతుపోరాటాన్ని తేకూడదని రాష్ట్ర రైతు కార్యనిర్వాహకసభలో తీర్మానం తెచ్చాడు. కాని మిగిలిన సభ్యులు దానిని వ్యతిరేకించి ఓడించారు. ఒకవైపున ఆరోజులలోనే రాష్ట్ర కాంగ్రెసు కమిటీల అనుమతి లేకపోయినా, కాంగ్రెసు వ్యక్తులు స్థానికంగాను, వ్యక్తిగతంగాను ప్రజల హక్కులను రక్షించడానికై సత్యాగ్రహంచేయడానికి హక్కుగావాలని వాదిస్తూవున్నప్పుడు, తాను నాయకుడుగాఉన్న రైతుసంఘాలలో అట్టి స్వాతంత్ర్యాన్ని స్థానిక రైతుసంఘాలకు ఉండకూడదని వాదించడంలో రంగాగారి అవకాశవాదం బయటపడుతుంది.

పశ్చిమగోదావరిలో కాళీపట్నపు రైతులు జమీందారు అక్రమంగా తమభూములు లాగుకొని వ్యవసాయం చేయబోతే అడ్డుపోయి, సత్యాగ్రహంచేశారు. ఆసందర్భంలోకూడ రంగాగారు స్థానిక రైతు సేవకులను



నిరసించాడు. ప్రజలు, ప్రజాసేవకులు చొరవతీసుకొని ప్రజాహక్కులను కాపాడడానికి ముందుకురావడమంటే రంగాగారికి ఎంత అయిష్టమో ఇవి రుజువుచేశాయి. ప్రజల చొరవ అవకాశవాది (అపర్ట్యునిస్టు) ఆటలను సాగనివ్వదు. అది అవకాశవాది (అపర్ట్యునిస్టు) నాయకత్వాన్ని నాశనం చేస్తుంది. అందుచేతనే అపర్ట్యునిస్టు రంగాకు ప్రజలచొరవ, ప్రజాపోరాటాలంటే అంత అయిష్టం.

## కిసాన్ మజ్‌దూర్‌పార్టీ నినాదం

సుభాష్‌బోసుకంటె తక్కువతినడం ఎందుకని మన ఆచార్యులవారు అనుకున్నాడు. సుభాష్‌బోసు ఫార్వర్డ్ బ్లాక్ పెడితే, తాను మరో రాజకీయ పార్టీని యెందుకు స్థాపించగూడదని చంకలు యెగరేశాడు. అఖిల భారత రైతువుద్యమ నాయకుడైన తనకు యిదెంత అని రొమ్ములు విరుచుకున్నాడు. "కిసాన్ మజ్‌దూర్‌పార్టీ" నినాదం లేపాడు. "రంగా అండు మార్క్సిజము" అనేపుస్తకంలో ఆపార్టీ ఆవశ్యకతనుగూర్చి యిలా వ్రాసుకున్నాడు:

"త్రిపురీ కాంగ్రెసు అవడంతోనే రంగాగారు కిసాన్ మజ్‌దూర్ పార్టీని యేర్పరచాలని సూచించాడు. దానిలో సోషలిస్టులు అందరూ ఉండవచ్చును. రైతు, కార్మిక సంఘాలు దానికి అనుబంధశాఖలుగా వుండాలి. రైతులను, కూలీలను రాజీపంథాను పోనీయకుండా విప్లవ పంథాన నడపాలి. కాంగ్రెసు సోషలిస్టులు, వారికి మద్దతుజేసే కమ్యూనిస్టులను రాజకీయంగా దిగజారుడుపంథా అవలంబించకుండా జేయాలి. దీనికి కిసాన్ మజ్‌దూర్‌పార్టీ నాధారంగాగొని దేశంలో ఒక మొదటిరకపు రాజకీయ పార్టీని నెలకొల్పాలని ఆయన వాంఛిస్తున్నాడు. అందుకని కిసాన్ మజ్‌దూర్‌పార్టీని స్థాపించాడు." (పేజీ 12)

ఆ పార్టీ పాలసీ, ప్రోగ్రాములగూర్చి తెల్పుతూ ఆ పుస్తకంలోనే మరొకచోట యిలా వ్రాసుకున్నాడు:

"కాంగ్రెసు సోషలిస్టులతో కలిసి వుండేందుకుగాను 'నేషనల్ ఫ్రంటు గ్రూపు' (కమ్యూనిస్టులు) కిసాన్‌సభతోపాటు ముందుండి పోరాటాలను నడపడానికి జంకినారు. అప్పుడు ఆపని కిసాన్‌సభకు కమ్యూనిస్టులు వదిలివెయ్యాల్సింది; కాని కిసాన్‌సభ వర్గసంస్థ అగుటవల్ల రాజ

కీయపార్టీ నిర్వహించాల్సిన విధులను అది నిర్వహించడానికి తలపెట్టగూడదని కమ్యూనిస్టులు పట్టుబట్టారు." (పేజీ 13)

దీన్నే యింకా స్పష్టపరుస్తూ "రైతు - కూలీ ప్రజారాజ్యం" అనే పుస్తకంలో రంగాగారు 'కిసాన్ మజ్‌దూర్'పార్టీపేర యిలావ్రాసుకున్నారు:

"కాంగ్రెసు చెరగుపట్టుకొని ప్రాకులాడే పార్టీగాదు కిసాన్ మజ్‌దూర్‌పార్టీ. సమయంవచ్చినప్పుడు అనగా ప్రజాపరిషత్ ఎన్నికల సమయములోను, కాంగ్రెసుద్వారా బూర్జువావర్గంవారు ప్రజలపై తమబలాన్ని పెంపొందించుకోజూచె సమయంలోను కాంగ్రెసునుండి విడబడి, రైతు కూలీ ప్రజాసామాన్యమును ప్రత్యేక నాయకత్వంక్రింద పనిజేయాలనికూడా హెచ్చరించుటకు వెనుకాడదు కిసాన్ మజ్‌దూర్‌పార్టీ." (పేజీ 25.)

పై రచనలన్నిటినిబట్టి తేలేదేమిటి? కాంగ్రెసు నాయకత్వం రాజీబేరాలతో వెనుకాడుచున్నప్పుడు కిసాన్‌సభ వెనుకాడగూడదు. దేశం యొక్క రాజకీయనాయకత్వం సంపాదించడానికి, కాంగ్రెసు మితవాద నాయకత్వాన్ని ఊడబెరకడానికి, అదే మంచి సమయం. చిన్న చిన్న స్థానికపోరాటాలతో రైతుసంఘాలుకూర్చోగూడదు. దేశవ్యాపిత రాజకీయ పోరాటాన్ని బయలుదేరదీసి నాయకత్వం వహించాలి. అందుకుగాను రైతు, కార్మిక సంఘాలతోను, సోషలిస్టులతో గూడిన ఒక 'మొదటిరకపు' (First-rate) రాజకీయపార్టీని స్థాపించాలి. కాంగ్రెసును అంటిపెట్టుకుని వుండాలనే అభిలాషతో కమ్యూనిస్టులు అట్టి కిసాన్ మజ్‌దూర్‌పార్టీ వారికి (రంగాకు) అడ్డురాకూడదు. "కాంగ్రెసు చెరగుపట్టుకుని ప్రాకులాడే"కమ్యూనిస్టుపార్టీలాగ కిసాన్ మజ్‌దూర్‌పార్టీ వుండదు. "కాంగ్రెసునుండి విడబడి రైతు కూలీ ప్రజాసామాన్యాన్ని ప్రత్యేక నాయకత్వంక్రింద" కిసాన్ మజ్‌దూర్‌పార్టీ 'రైతు కూలీ ప్రజారాజ్యస్థాపన' కొరకు నడుపుతుంది. ఒక వేళ కాంగ్రెసు బ్రిటిష్‌ప్రభుత్వంతో రాజీపడి ప్రజాప్రతినిధి పరిషత్‌ను సాధించితే ప్రజాప్రతినిధి పరిషత్ యెన్నికల్లో కార్మిక కర్షక ప్రతినిధులను 'బూర్జువాకాంగ్రెసు ప్రతినిధులకు' వ్యతిరేకంగా పెడుతుంది. ఇవన్నీ సాధించడానికి కిసాన్ మజ్‌దూర్‌పార్టీ యిప్పటినుండే 'రాజకీయ నాయకత్వం' వహించడానికి ముందుకు రావాలి.

కాంగ్రెసు నాయకత్వాన్ని ఊడబెరికి 'మరో నూతన నాయకత్వాన్ని' నెలకొల్పడానికి సుభాష్‌బోస్ ఫార్వర్డు బ్లాకు స్థాపనద్వారా కాంగ్రెసులో



సాగించిన విచ్ఛిన్న చర్యలకు ఆచార్యులుగారు కిసాన్ మజ్‌దూర్‌పార్టీ స్థాపనకు పడ్డ అవస్థలకు తేడా యేమైనా వుందా? ఇద్దరి ఆశయాలు ఒకటే. మార్గంమాత్రం కొద్దిగా భేదించింది.

కాంగ్రెసు నాయకత్వం స్వాతంత్ర్య పోరాటాన్ని సాగించితే, రాజకీయ నాయకత్వం తమచేతులనుండి పోతుందని రంగాగారి ప్రధానభయం. అందుకని తన కిసాన్ మజ్‌దూర్‌పార్టీయే పోరాటాన్ని ముందుగా సాగించితే 'రాజకీయ నాయకత్వం' తన చేతుల్లోనే భద్రంగా వుంటుందని ఆయన తాపత్రయం. బ్రిటన్ ప్రభుత్వం ఒకవేళ కాంగ్రెసుతో రాజీపడినా, 'రాజకీయ నాయకత్వం' తనచేతుల్లోనే వుంటుందిగాబట్టి, 'కార్మిక, కర్షక ప్రతినిధులను' యెన్నికల్లో హెచ్చుగా గెల్పించుకోవచ్చును. పాపం! ఆచార్యులవారు నినాదాలిచ్చినంతమాత్రానే రాజకీయ నాయకత్వం వచ్చి ఒళ్లో పడుతుందనుకున్నాడు. ఊరకే తీవ్రమైన నినాదాలు సమయముకాని సమయములో యివ్వడంమూలాన 'రాజకీయ నాయకత్వం'రాదని గ్రహించలేకపోయాడు. తీవ్రవాద పదజాల ముపయోగించడములో పోటీపడవచ్చు; కాని అప్రస్తుతమైనవానికోసం పరుగు లిడటంవలన పల్టీలు కొట్టడం జరుగుతుంది. స్వాతంత్ర్య పోరాటంకోసం ప్రజలను ఆర్గనైజు చేయడానికి, శత్రువును జయప్రదంగా యెదుర్కొనడానికి, అనువైన ఎత్తులు వేయడంలో బుద్ధిని ప్రయోగించాలిగాని, సమయానుకూలంగా ప్లేటులు మార్చడంవలన కార్యసిద్ధిగానేరదు. రంగాగారి కార్యక్రమము అట్టిదేదీ చేయలేదు. పైగా 'రాజకీయ నాయకత్వం' సంపాదించడానికి ఆయనపడ్డ తంటాలేవో చూద్దాం.

## వాగాడంబరం - కార్యశూన్యత

అవి సామ్రాజ్యవాదపు యుద్ధపురోజులు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా భారత దేశాన్ని ప్రభుత్వం యుద్ధంలోకి యీడ్చింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వర్కింగుకమిటీ కోర్కెలను నిరాకరించగా కాంగ్రెసు మంత్రులు వర్కింగుకమిటీ అనుజ్ఞపై రాజీనామాలిచ్చారు. తీవ్రవాదులందరూ అందుకు సంతసించారు. ఐక్యతతో కాంగ్రెసు వెంటనే ప్రజాస్వాతంత్ర్య పోరాటాన్ని ప్రారంభించాలని కమ్యూనిస్టుపార్టీ, అఖిల భారత కిసాన్‌సభ కోరాయి. దేశవ్యాపితమైన ప్రజాపోరాటం, జాతీయోద్యమము కాంగ్రెసుసంస్థ ద్వారానే సాధ్యమౌతుందనీ, అందుకు కాంగ్రెసు నాయకత్వం పూనుకొనేందుకు తీవ్రవాదులందరూ కృషిజేయాలనీ కోరబడెను.

సత్యాగ్రహం తీవ్రవాదులుమాత్రం చేయడం లాభములేదని, యుద్ధ వ్యతిరేక పోరాటము, ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని యెదిరించు పోరాటము జరుపాలనీ, స్థానిక ప్రజా, కార్మిక, కర్షక పోరాటాలుసాగించి జాతీయోద్యమానికి నూతనస్వరూపం ఇవ్వాలని కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘాలు చెప్పాయి.

రంగాగారు పైవాదాన్ని అంగీకరించక నూతన కార్యక్రమాన్ని యిచ్చాడు. పోరాటాన్ని కాంగ్రెసుద్వారాగాక కాంగ్రెసునుండి రాజీనామా యిచ్చి కార్మిక కర్షక రాజ్యంకోసం కిసాన్ మజ్దూర్‌పార్టీ నాయకత్వం క్రింద జరపాలని సూచించాడు. ఈ వాదననే రంగాగారు 1940 జనవరి 7, 14తేదీల 'క్రాంతి' పత్రికలో వ్రాసిన వ్యాసాల్లో విపులపర్చాడు. కార్మిక కర్షకప్రమాణాన్ని ఒకదానిని తయారుచేశాడు.

'పోరాట కార్యక్రమాన్ని' ప్రారంభించాడు మొదటిఅంకం 1940 వ సంవత్సరపు స్వాతంత్ర్యదినోత్సవాన్ని ప్రత్యేకంగా జరపడంతో ప్రారంభమయింది. సుభాస్‌బోస్ ఒకప్రక్క, రంగాగారు మరొకప్రక్క కాంగ్రెసు ఐక్యతను విచ్ఛిన్నంచేయపూనుకున్నారు. స్వాతంత్రసమరం ఐక్యతతో సాగించాల్సిన రోజుల్లో, పవిత్రమైన స్వాతంత్ర్యదినోత్సవమునాడు వేరే వేరే సభలుపెట్టి, ఐక్య ప్రజాశక్తిని, ఉత్సాహాన్ని ప్రదర్శితమవ్వకుండా చేశారు.

స్వాతంత్రదినోత్సవాన్ని (1940 జనవరి 26) ప్రత్యేకంగా, ప్రత్యేక స్వాతంత్రప్రమాణముతో, జరపడానికి రంగాగారి వాదంయిది: బ్రిటిష్‌ప్రభుత్వం కాంగ్రెసుకు 'ప్రజాప్రతినిధుల పరిషత్తు'ను ప్రసాదింపనున్నది. దానికి కార్మిక కర్షక ప్రతినిధులు హెచ్చుమంది ఎన్నుకోబడడానికి వీలుండకపోవచ్చుననీ, అందుచేత యిప్పటినుండే ఒక 'రైతు - కార్మిక రాజ్య' ప్రమాణానికి ప్రత్యామ్నాయంగా తయారుజేసి, దాన్లో "మేము రైతు కూలీ రాజ్యం స్థాపించడానికి యిందుమూలకంగా పూనుకున్నాం" అని శపథంచేయాలని అన్నాడు.

సోషలిజంలో నమ్మకమున్నవారందరి ఆఖరి గమ్యస్థానం కార్మిక-కర్షక ప్రభుత్వస్థాపనమే అయినా, స్వాతంత్రదినోత్సవం సంపూర్ణ స్వాతంత్ర్యంకోరే భారత ప్రజలందరు - కూలీలు రైతులేగాక, లాయర్లు, డాక్టర్లు, వర్తకులు వగైరా మధ్యతరగతివారు, పెట్టుబడిదారులు వగైరా అందరూ ఐక్యకంఠంతో బానిసశృంఖలాలను బ్రద్దలుచేస్తామని ప్రతిజ్ఞ గైకొనటానికి



నిర్ణయించబడింది. ఆరోజున కార్మిక కర్షక ఆదర్శాన్ని స్వాతంత్ర ఆశయానికి పోటీగా తీసుకొనిరావడం యెంత విషాదకరం? స్వాతంత్ర ఆశయం, కార్మిక-కర్షకరాజ్య ఆదర్శానికి విరుద్ధమేమీగాదు. పైగా మొదటిది రెండో దానికి ప్రాతిపదిక మాత్రమే అవుతుంది.

రంగాగారి పై విచ్ఛిన్న మార్గానికి కారణం ఆయన అవకాశవాదం తప్ప మరేమీగాదు. బ్రిటన్‌తో కాంగ్రెసు నాయకత్వం రాజీపడిపోయి తత్ఫలితంగావచ్చే ప్రభుత్వ అధికారంలో తనకు యెచ్చట చోటులేకుండా చేస్తుందోనని తాపత్రయంతో పైనడకలంతా నడిచాడు. పైకి పోరాటం గావాలనీ, కాంగ్రెసు రాజీపడకుండా విప్లవపోరాట కార్యక్రమాన్ని తీసుకు రావాలనీ పెద్ద కబుర్లుచెప్పినా, ఆచరణలో తానుగూడ రాజీఫలితంగావచ్చే పదవులు సంపాదించడానికి తయారయ్యాడు. ప్రభుత్వంతో కాంగ్రెసు రాజీపడడానికి యేమీ అవకాశంలేదని, కాంగ్రెసు ప్రజాపోరాటం సాగించేటట్లు చేయడం తమందరి ప్రస్తుత కర్తవ్యమని గుర్తించలేకపోయాడు. 'కార్మిక కర్షక రాజ్యస్థాపన'కొరకు 'పోరాటము సాగించాలనే ముసుగు'క్రింద తన అవకాశవాదాన్ని, శాసన సభలలో ప్రవేశించుదామనే వ్యామోహాన్ని, (కానిష్టిట్యూషనలిజము) మరుగుపర్చుకోవాలని తంటాలుపడినాడు.

## వ్యష్టి సత్యాగ్రహం - రంగాగారి దిగజారుడు

కాంగ్రెసు క్రిందగాక, కాంగ్రెసునుండి రాజీనామాయిచ్చి, కార్మిక కర్షక రాజ్య స్థాపనకొరకు దేశవ్యాపిత ప్రజాపోరాటం తీసుకురావాలన్న రంగాగారు, ఆయన కిసాన్ మజ్దూర్‌పార్టీ ఏమిచేశారో చూడండి. మొదట్లో ఆయన వార్ధావెళ్ళి గాంధీజీతో సంప్రదించాడు (1940 లో.) నిడుబ్రోలు తిరిగివచ్చి మైనారిటీసమస్య తేలనిదే సత్యాగ్రహం ప్రారంభించరాదని, మతకలహాలు వస్తాయని, ప్రకటించాడు. ఆ తరువాత కాంగ్రెసు నుండి రాజీనామాలిచ్చి జైళ్ళకుపోవాలని సూచించాడు. ('క్రాంతి'వ్యాసాలు). 1940 సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో గాంధీగారు వ్యక్తి సత్యాగ్రహం ప్రారంభించితే 'భలే'గావుందని తలవూపాడు. రంగాగారూ! పల్టీలుకొట్టడంలో భలే మొనగాడవయ్యా! కాంగ్రెసు నాయకత్వంక్రింద పోరాటం పనికిరాదన్నవాడవూ నీవేనయ్యా; గాంధీగారి వ్యక్తిసత్యాగ్రహాన్ని 'విప్లవ పోరాట'మని పొగడినవాడవూ నీవేనయ్యా! ఆరితేరిన ఆపర్చునిస్టువు గాబట్టే యీ ప్లేటులన్నీ నీకు సాధ్యమౌతున్నాయి. వాగాడంబరం - కార్య

శూన్యత అనేదాన్ని సార్థకం జేసుకున్నావు. పైగా కమ్యూనిస్టులను వ్యక్తి సత్యాగ్రహంలో జేరనందుకు పిరికిపందలని తిడుతావ్! ఔరా! యెంత సాహసం! కమ్యూనిస్టులు నీవలె అవకాశవాద దృక్పథంతో కాంగ్రెసుకు పోటీగా ప్రవర్తించలేదనా? కాంగ్రెసు సంస్థద్వారా దేశవ్యాపిత ప్రజాపోరాటాన్ని అన్నిపక్షాల ఐక్యతతో సాగించుటకు కృషిజేశారు. రంగా గావించిన కాంగ్రెసుపోటీ, విచ్ఛిన్నచర్యలన్నిటిని ఎదుర్కొని ప్రజాపుద్యమాన్ని ముందుకు గొంపోయారు. వ్యక్తి సత్యాగ్రహంద్వారా జైళ్ళకుబోయి కూర్చోవడంకన్నా ప్రజలమధ్యనుండి ప్రజాపోరాటాలను వృద్ధిజేస్తూ, ప్రజా వుద్యమాన్ని అభివృద్ధి జేయడంద్వారానే స్వాతంత్ర్యమును గడింపగలం. అదొక్కటే మార్గం. ఆ దీక్షతో కమ్యూనిస్టులు పనిజేశారు. ఇందుకే ప్రభుత్వ నిర్బంధానికి యే పక్షము అవనంత తీవ్రంగా గురి అయ్యారు. రైతుల, కార్మికుల హక్కులను రక్షించడానికి కృషిజేశారు. వ్యక్తి సత్యాగ్రహ ముసుగుక్రింద ప్రజా పోరాటాలనుండి రంగాగారివలె తప్పించుకొని జైలురక్షణ కోరుకోలేదు. అయినప్పటికీ వేలకువేలు కమ్యూనిస్టులు ప్రజాసేవజేస్తూ ప్రజా వుద్యమాన్ని అభివృద్ధి జేస్తున్నందుకు జైళ్ళకు వెళ్ళడానికి వెనుదీయలేదు.

## ఆగస్టు సంఘటనలు:

### కాంగ్రెసును ఆక్రమించుకోడానికి రంగాగారి మరోయత్నం

‘కిసాన్ మజ్‌దూర్‌పార్టీ’, ‘రైతు - కూలీ ప్రజారాజ్యం’ స్థాపన చెయ్యాలనే అతివాద నినాదాలతో కాంగ్రెసును ఆక్రమించుకోవాలని రంగాగారు యేవిధంగా తంటాలుపడిందీ చూశాం. రాజకీయ చైతన్యముతో కూడుకొనివున్న రైతువుద్యమము ఆయన ఆటలను సాగనివ్వలేదు. ఆయన ఆపర్చ్యునిస్టు పంథాను పూర్తిగా త్రోసివేసింది. రైతు వుద్యమము కాంగ్రెసు మహాసంస్థలోని ఐక్యతను విచ్ఛిన్నంగాకుండా కొంతవరకు కాపాడగల్గింది. దానితో రంగాగారు రైతువుద్యమములో తన అవకాశవాదాన్ని సాగించుకోవడం సాధ్యముగాదని పూర్తిగా గ్రహించాడు. దీనితో ప్లేటు మారింది.

వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొని కాంగ్రెసు నాయకుల మన్ననలను, గాంధీజీ ఆశీర్వాదాన్ని పొంది పూర్వంజేసిన పాపమేమన్నా వుంటే పరిహాముర జేసుకుందామని ఆశించాడు.



ఆగస్టు సంఘటనలు ప్రారంభంగావడంతో ఆచార్యులవారికి యింకా మంచిఅవకాశం లభించింది. 1942 ఆగస్టు 8 న ప్రభుత్వం జాతీయనాయకులను అరెస్టుచేసి ప్రజలను రెచ్చగొట్టింది. అపుడు అనేకమంది కాంగ్రెసు దేశభక్తులు, ప్రజలు, విధ్వంసకచర్యలలో పాల్గొన్నారు. ప్రభుత్వం కొట్టిన దెబ్బకు దెబ్బతో సమాధానం యివ్వాలనే ఉద్రేకంతో వారాపనులకు పూనుకున్నారు. విధ్వంసక చర్యలు కొనసాగించడం స్వాతంత్ర్య పోరాటమని భావించారు. కాని గాంధీజీ, ఉపవాస సందర్భంలోను, విడుదలానంతరం, ఆగస్టు సంఘటనలతో కాంగ్రెసుకెట్టి సంబంధంలేదని, కాంగ్రెసు వుద్యమమే ప్రారంభించలేదని, వెల్లడిజేశారు. ఇదేవిధంగా బైటనున్న కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులు అయిన శ్రీమతి సరోజినీనాయుడు, జైలులోనున్న కాంగ్రెసు వర్కింగుకమిటీ అధ్యక్షులూ మరింత స్పష్టపర్చారు. రైతు వుద్యమము, కమ్యూనిస్టుపార్టీ ఆగస్టు సంఘటలు ప్రారంభమైనప్పటినుండీ యీ వైఖరే తీసుకుని పనిజేశాయి. దేశరక్షణకు హానిగల్గించే విధ్వంసక చర్యలు స్వాతంత్రోద్యమాన్ని, ప్రజలను, బలహీనపర్చి ప్రభుత్వ నిరంకుశత్వాన్ని హెచ్చుజేస్తాయని ప్రచారంజేస్తూ, వాటికి వ్యతిరేకంగా ప్రజల్లో ప్రచారం గావించాయి. దేశం నలుమూలలా వ్యాపించకుండా తీవ్ర కృషి జేశాయి. దేశరక్షణకు పాటుబడుటద్వారాను, ఆహారకరువు వగైరా ప్రజా సమస్యలను పరిష్కరించుటద్వారాను భారత స్వాతంత్రోద్యమాన్ని ముందుకు తీసుకుపోగల్గుతామని ప్రజలకు, దేశభక్తులకు నచ్చజెప్పుతూ ప్రచారంసాగించాయి. ముస్లిములీగు - కాంగ్రెసు ఐక్యతపై ఆధారపడిన జాతీయైక్యతను నిర్మించుటద్వారానే కాంగ్రెసునాయకులను విడిపించుకొని, జాతీయప్రభుత్వాన్ని స్థాపించగల్గుతామని ప్రచారంజేశాయి. ప్రజలు క్షామముతో బెంగాలు, రాయలసీమ, మలబారు వగైరా ప్రదేశాలలో చస్తుంటే, క్షామనివారణ కార్యాలు కొనసాగించుటకు తీవ్రకృషిజేసి ప్రజలనురక్షించగల్గాయి.

ఇక రంగాగారు, ఆయన బృందం యేమిచేశారో చూడండి; కాంగ్రెసు నాయకులంతా ఆకస్మికంగా అరెస్టుఅయినసమయంలో కాంగ్రెసు యంత్రాన్ని వశపర్చుకోవాలని యెత్తుయెత్తారు. చిరకాలమునుండి రంగాగారు కాంక్షిస్తున్న, తన జీవితాశయమైన కాంగ్రెసు నాయకత్వపట్టాభిషేకము తనకుతానే కట్టుకోవడానికి సందుదొరికినదని యెగిరి గంతేశాడు. ఆగస్టు సంఘటనల సమయంలో విధ్వంసకచర్యలకు ప్రోత్సాహమిచ్చారు.

గాంధీజీ ఆగస్టు సంఘటనలు, విధ్వంసకచర్యలు కాంగ్రెసు వుద్యమము కాదన్నతదుపరిగూడ కాంగ్రెసుపేర రహస్యపత్రికద్వారా (రణగర్జన) విధ్వంసకచర్యలను ప్రోత్సహించుతూనే రంగాగ్రూపు పనిచేసింది. గాంధి గారిపేరుతో అమెరీచేసే ప్రచారాన్నే సాగించారు. జపాను అనుకూల ప్రచారానికికూడ వెనుదీయలేదు. ఆగస్టు 9 వార్షికోత్సవానికి ఆంధ్రలో రంగాబృందము, కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ఫార్వర్డుబ్లాకులచేత నడుపబడిన 'రణగర్జన' అనే రహస్యపత్రిక స్పష్టంగా విధ్వంసకచర్యలు సాగించమని కార్యక్రమమిచ్చింది. అదేసంచికలో జయప్రకాశనారాయణ "పోరాటంలో మొదటిదెబ్బ కొట్టడమయిపోయిందనీ, ఇక రెండోదెబ్బకొట్టడానికి తయారు గావాలనీ" ప్రకటనజేశాడు. 1943 ఆగస్టుకు కాంగ్రెసు దేశభక్తులు విధ్వంసకచర్యలు కాంగ్రెసు కార్యక్రమంకాదని తెలుసుకున్నారు. రహస్యంగా కాంగ్రెసుపేరుతో పత్రికలను ప్రకటించడానికి యెవరికీ అధికారం లేదనికూడ దేశభక్త కొండా వెంకటప్పయ్య, శ్రీమతి సరోజనీదేవిగార్ల వంటి ప్రసిద్ధ కాంగ్రెసువాదులే ప్రకటించారు. కాని రంగా అనుచరులు మాత్రం విధ్వంసకకార్యక్రమాన్ని కాంగ్రెసుపేరుతో ప్రకటించే 'రణగర్జన' అనే రహస్య పత్రికలో యిస్తూవచ్చారు.

'రణగర్జన' వ్రాతలను, కాంగ్రెసు సోషలిస్టు, ఫార్వర్డుబ్లాకు వాదనలను, రంగాగ్రూపు పత్రికఅయిన 'జమీన్‌రైతు' పత్రిక ఆగస్టు 6 వ తేదీ సంచికలో లీగల్‌భాషలో పునరుద్ఘాటించింది. జయప్రకాశ్ పోరాటంలో రెండోదెబ్బ కొట్టడానికి తయారుగావాలంటే 'జమీన్‌రైతు'లో యిలా హెచ్చరింపబడింది. "సామ్రాజ్యవాదమును ఓడించలేకపోయామని గోళ్లు గిల్లుకుంటూ హర్చుంటే ప్రయోజనమేమి? జాతీయ శక్తి యుక్తులన్నింటితో స్వాతంత్ర్యం సాధించాలిగదా?" అనగా క్రిందటి ఆగస్టురోజులలో జరిగిన చర్యలన్నిటినీ తిరిగి కొనసాగించాలనేగదా! అంటే జపాను అనుకూల ప్రచారాన్ని లీగల్‌భాషలో పునరుల్లేఖించడంగాదా? 'జమీనురైతు' పత్రిక గాంధీజీకే అప్రదిష్ఠ కల్గించేవ్రాతలువ్రాసింది. ఉదాహరణకు 'జమీన్‌రైతు' 8-10-43 సంచికలో కోలనార్ అనే పేరుతో ఒక వ్యాసంపడింది. అది కాంగ్రెసుపేరుతో రహస్యపత్రికలు నడుపుతూ జపాను అనుకూలప్రచారం జేస్తున్న కాంగ్రెసుసోషలిస్టులు వగైరాలను సమర్థించింది. అంతేగాకుండా, గాంధీజీ విధ్వంసకచర్యలను ఖండించలేదనీ, గాంధీజీ వైస్రాయికివ్రాసిన లేఖలలో లేనివిషయాలను గాంధీజీకి అంటగట్టిఅయినా తన జాతీయ



విద్రోహమైన పంథాను సమర్థించుకుంది. "అలనాడు దేశమంతటా జరిగిన విధ్వంసక చర్యలను సమర్థించడంగాని, నిరసించడంగాని యింతవరకు గాంధీజీ చేయలేదు." అని అదివ్రాసింది. గాంధీజీ విధ్వంసకచర్యలను తన లేఖల్లో ఖండించడం అందరికీ తెలిసినవిషయమే. అయినా గాంధీజీ పేరుతోనే విధ్వంసక కార్యక్రమాన్ని సమర్థించడానికి పూనుకొంది. ఔరా! ఎంత సాహసం!

'జమీన్‌రైతు' పత్రిక ఖూనీలనుగూడ సమర్థించడానికి వెనుదీయలేదు. బెంగాల్‌లో కామ్రేడ్ ఫణిచక్రవర్తిని జపాను అనుచరులు ఖూనీ చేశారు. దేశరక్షణ కార్యక్రమంగాగల ప్రజాసేవకులపై, దేశరక్షణలను భగ్నంజేసి, జపాను దుండగీడులను ఆహ్వానించాలనే పంచమాంగదళం కత్తికట్టడం సహజమే. దేశద్రోహులగు పంచమాంగదళం చేసిన యీ ఖూనీని 27-8-43 వ తేదీ 'జమీన్‌రైతు' పత్రిక యెలా సమర్థించిందో చూడండి: "కమ్యూనిస్టు నాయకులు చెప్పినమాట విశ్వసించినందుకు అనుచరునికి పట్టినగతి చూచారా! ఈ టక్కరి గురువులు అడ్డంవచ్చారా!" అని బెదిరించుతూ వ్రాసింది. ఇది పంచమాంగదళం చేసిన ఖూనీలను పరోక్షంగా సమర్థించడంగాక మరేమిటి?

వ్రాతల్లోనేగాకుండా చేతల్లోగూడ వాస్తవంగా యేమిచేశారో చూద్దాం. విశాఖపట్నం జిల్లాలో రంగాగ్రూపు నాయకులు తమ అమాయకపు అనుచరవర్గంచేత దోపిళ్లు వగైరా అరాచకచర్యలు చేయించారు. గుంటూరుజిల్లా బాపట్ల తాలూకాలోగూడ దోపిళ్లు చేయించారు. కడప జిల్లాలో విధ్వంసక కార్యక్రమమే స్వతంత్ర వుద్యమమని కాంగ్రెసు వర్కర్లకు రంగాగారే స్వయంగా బోధించారు. ఆహార సమస్య తీవ్రమై దేశములో ఆహారకరువు హెచ్చైనప్పుడు ఆహార సమస్యా పరిష్కారమునకు 'కరువుదోపిళ్లు' మార్గమని రంగాగ్రూపు ప్రచారంజేసింది. కంట్రోలు విధానాన్ని వ్యతిరేకించి, దొంగ వ్యాపారాన్ని ప్రోత్సహించింది. రాజకీయ రంగంలో అరాజకత్వం వ్యాపింపజేయడానికి కృషిజేసినట్లే, ఆర్థికరంగములోగూడ అరాజకత్వాన్ని ప్రచారంజేసింది.

ఈవిధంగా ఆగస్టు సంఘటనల తదనంతరం రంగాగ్రూపు రహస్య, బహిరంగ పత్రికలద్వారా కాంగ్రెసుపేరుతో కాంగ్రెసుకు అప్రతిష్ఠతెచ్చునట్టి జాతీయ హానికరమైన అరాచక కార్యక్రమాన్ని సాగించింది. దీనినే సిగ్గులేకుండా యిప్పటికీ 'జాతీయోద్యమముగా' 'స్వాతంత్ర్యపోరాటంగా'

డబ్బా వాయింటుకొంటూంది. జాతీయోద్యమ నాయకత్వం, కాంగ్రెసు నాయకత్వ వారసత్వం 'విప్లవపంథా' ను తామే అనుసరించినామని ప్రగల్భాలు చెప్పుకుంటున్నారు. కమ్యూనిస్టులు, రైతువుద్యమ సేవకులు జాతీయ విద్రోహపంథా అవలంబించినారని, అందుచే వారికి జాతీయోద్యమములో, కాంగ్రెసులో స్థానం ఉండకూడదని, రంగాగారు రంకెలు వేస్తున్నాడు. కాంగ్రెసు పేరుప్రతిష్ఠలకు, సాంప్రదాయాలకు భంగకరమైన జపాను అనుకూల విధ్వంసక కార్యక్రమాన్ని, ప్రజలను, స్వాతంత్రోద్యమాలను విధ్వంసమొనర్చే దోపిళ్ళు, అరాచకచర్యలు గావించిన రంగాగ్రూపుదా 'జాతీయ విద్రోహపంథా?' దాన్ని యెదుర్కొంటూ దేశరక్షణ కొరకు, కాంగ్రెసు నాయకుల విడుదలకోసం, ప్రజలను కరువుకాటకాల నుండి కాపాడడానికి పాటుబడుటద్వారా, ఆహార కరువు వగైరా ప్రజా సమస్యలను పరిష్కరించుట ద్వారా, భారత స్వాతంత్రోద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి అహర్నిశాలు కృషిజేసిన కమ్యూనిస్టులదా 'జాతీయ విద్రోహపంథా'? ఎవరిది జాతీయ విద్రోహపంథా అయినదీ దేశభక్తులూ, ప్రజలే గుర్తించుతున్నారు.

## రంగాగ్రూపు విచ్ఛిన్న కార్యక్రమం - రైతువుద్యమములో చీలికలు

రంగాగారు ప్రస్తుతం ప్రజావుద్యమాలను విచ్ఛిన్నం గావించడానికి సాగించే విచ్ఛిన్న కార్యక్రమాన్నిగూర్చి తెలుసుకునేముందు రైతు వుద్యమములో ఐక్యత రాకుండా ఆయన గావించిన చర్యలను విచారిద్దాం.

1930 - 33 లో కాంగ్రెసు సాగించిన సమిష్టి శాసనోల్లంఘనం ఆపుచేసినతరువాత, కాంగ్రెసువర్కర్లు చాలమంది రైతుసంఘాల నిర్మాణం వైపుకు ఆకర్షింపబడ్డారు. కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులు, రంగాగ్రూపు అందరూకలసి రైతుసంఘాల నిర్మాణమునకు పూనుకున్నారు బలిష్టమైన రైతువుద్యమాన్ని జాతీయోద్యమానికి అండగా అభివృద్ధిచేయ ప్రారంభించారు. రైతుసంఘాలలో విచ్ఛిన్న దృక్పధాలు గలవారిని (కాంగ్రెసు, కమ్యూనిస్టు, తదితర ప్రజాసేవకులను) అందరినీ కలపి, ఐక్య రైతువుద్యమాన్ని నిర్మించడానికి కృషి ప్రారంభమైంది అంతకుముందున్న రైతు సంఘాలన్నిటిని కలిపి, ఒకేసంఘంగా నెలకొల్పాలని ప్రయత్నాలు జరిగాయి. చాలవరకు అందరూ 'ఆంధ్రరాష్ట్రి రైతుసంఘం'లో వుండి పనిజేయడానికి, తదితర సంఘాలను రద్దుగావించి ఒకే బలిష్టమైన రైతు సంఘాన్ని నిర్మించడానికి, అవకాశాలేర్పడ్డాయి. అప్పట్లో ఆంధ్రదేశమందు ఆంధ్రరాష్ట్రి రైతుసంఘం, ఆంధ్రరాష్ట్రి జమీన్ రైతుసంఘం, ఆంధ్రరాష్ట్రి ఈనాందార్లసంఘం, రైతు రక్షణసంఘం, దక్షిణ భారత కార్మిక-కర్షక సమ్మేళనము; అని వ్యవహరింపబడుతూవున్న సంఘాలు వున్నాయి. 'ఆంధ్రరాష్ట్రి రైతుసంఘం' అన్నిటికన్నా హెచ్చు ప్రాతినిధ్యం కల్గి, అన్ని పక్షాలవారితో కూడుకొనివుంది. జమీన్ రైతుసంఘం జమీందారీ ప్రాంతంలోని రైతువర్కర్లతో హెచ్చుగా కూడుకొనివుంది. రైతువారీ ప్రాంతం వర్కర్లకు హెచ్చు సంబంధములేదు. రెబ్బాప్రగడ మందేశ్వర శర్మగారి లాంటి కాంగ్రెసువాదులకు దానితో హెచ్చు సంబంధముండేది. జమీన్ రైతుసంఘంలో పనిజేస్తున్న ప్రముఖులు, వర్కర్లు, దాదాపు అందరూ ఆంధ్రరాష్ట్రి రైతుసంఘంతో యేదోవిధంగా సంబంధం కలిగివుండేవారు. అలాగే ఈనాందార్ల రైతుసంఘం హెచ్చుగా యీనాం ప్రాంతంలోని రైతువర్కర్లతో సంబంధముండేది; ఆంధ్రరాష్ట్రి రైతుసంఘంతో గూడ దగ్గరసంబంధమే ఉండేది. ఈవిధంగా ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం, జమీన్ రైతుసంఘం, ఈనాందార్ల సంఘం-మూడూ దగ్గరసంబంధంతో పనిజేస్తూవుండేవి. ఆ పరిస్థితుల్లో నిర్మాణరీత్యా అవన్నీ కలిపి ఒకే సంఘంగా నిర్మింపబడడానికి, తద్వారా ఐక్య రైతు వుద్యమాన్ని నిర్మించడానికి అవకాశం యెంతోవుంది. అందుకుగాను 'ఆంధ్రరాష్ట్రి రైతు సంఘా'న్నే ఆంధ్ర రైతాంగానికంతకూ ఐక్య సంఘంగా గుర్తించి రైతు వుద్యమంలో ఐక్యతను నెలకొల్పడానికి కమ్యూనిస్టులు, యితర రైతువర్కర్లు సూచించారు. ఆంధ్రరాష్ట్రి రైతుసంఘం తరఫున జమీందారీ, యీనాందారీ ప్రాంతాల రైతు సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక వుపసంఘాలను నెలకొల్పి, ఆంధ్రరాష్ట్రి రైతుసంఘంక్రింద పనిజేయించాలని సూచించబడింది. సభ్యత్వం వేరువేరు సంఘాల తరఫున జేర్పించకుండా, రాష్ట్రి రైతుసంఘం ఒక్కదాని తరఫుననే జేర్పించి రైతుల్లో వివిధ సంఘాల ద్వారా కల్గే గందరగోళం లేకుండాచేయాలని సూచించబడెను. కాని దీనికి అప్పట్లో రంగాగారు అడ్డుపడ్డాడు. ప్రత్యక్షంగా ఆ సూచనలను వ్యతిరేకించకపోయినప్పటికిని, పరోక్షంగా రైతువుద్యమ ఐక్యతకు అడ్డుతగిలాడు.

రైతు రక్షణసంఘం, దక్షిణభారత కార్మికకర్షక సమ్మేళనము—యీ రెండుసంఘాలు రంగాగారి స్వంతసంఘాలు. వారి అనుచరులుతప్ప యితరు

లెవరూ అందులో అంతగాలేరు. ఏరోజుపడితేఆరోజు ఆసంఘాలను ఆంధ్ర రాష్ట్రరైతుసంఘంలో మిళితము చేయవచ్చును. అది వారిచేతిలోపని. అలా చేసి యితరసంఘాలకు (జమీన్‌రైతుసంఘం, ఈనాందార్ల సంఘం) రైతు వుద్యమ ఐక్యతకు తోడ్పడడానికి మార్గదర్శకులయ్యేవని. కాని రంగాగారు అదేమీచేయలేదు. తనకు స్వంతసంఘాలు వుండాలని పట్టుబట్టాడు. అన్ని పార్టీలువున్న ఐక్యరైతుసంఘంలో తనఆటలుసాగవనుకొని తనజేబుసంఘాలైన 'రైతురక్షణ సంఘాన్ని' 'దక్షిణభారత కార్మిక కర్షక ఫెడరేషను'ను ఆంధ్రరాష్ట్రరైతుసంఘంలో మిళితంచేయడానికి అంగీకరించలేదు. ముఠాలు కట్టడానికి, అవకాశవాదాన్ని కొనసాగించుకోడానికి, యెచ్చట వీలులేక పోతుందో అని భయంకాకపోతే మరే కారణమై యుంటుందంటారు?

రైతురక్షణ సంఘ ఆవశ్యకతనుగూర్చి తనచే రచింపబడిన 'కిసాన్ మూమెంటు' అను గ్రంథములో రంగాగారు యిలా వ్రాసుకున్నాడు: "1931వ సంవత్సరంలో జస్టిస్‌పార్టీ అనుయాయులు రాష్ట్ర రైతుసంఘాన్ని ఆక్రమించుకోడానికి తీవ్రప్రయత్నంజేశారు. వేమవరపు రామదాసు పంతులుగారి సహాయంతో కొన్ని నెలలు కుట్రలుసాగించి జయం పొందారు. కాంగ్రెసువాదులు, జస్టిస్‌పార్టీ అనుయాయులు రాజీపడి రామదాసు పంతులుగార్ని అధ్యక్షులుగా యెన్నుకున్నారు. ఈవిధంగా జరుగుతుందనేఊహించి, విప్లవభావాలు గల్గియుండి, రైతువుద్యమాన్ని సామ్రాజ్యవాద వ్యతిరేక దృక్పథంతోను, కాంగ్రెసుకు అనుకూలంగాను, వర్గసిద్ధాంతాలపైనా నడపడానికి కంకణంకట్టుకున్న రైతుసర్కార్లతో రైతురక్షణ సంఘాన్ని మేము కొందరం స్థాపించాం." (పేజీ 37)

ఒకవేళ 1931 లో జస్టిస్‌పార్టీ అనుయాయుల, రైతువుద్యమ వ్యతిరేకులచేతుల్లో పడడానికి 'రైతురక్షణసంఘాన్ని' స్థాపించినా 1936లో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంతో మిళితం జేయడానికి రంగాగార్కి యేమి అభ్యంతరముంది? అప్పుడు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం జస్టిస్‌పార్టీ అనుయాయిల చేతుల్లోగాని, రైతువుద్యమ వ్యతిరేకులచేతుల్లోగాని పడే అవకాశమేమీలేదే! అందులో వున్నవారంతా అతివాద దృక్పథంగల కాంగ్రెసువాదులేనే! కమ్యూనిస్టులేనే! యింకా మిగిలింది తమబృందమేగా! అలాంటప్పుడు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం రైతువుద్యమ వ్యతిరేకులచేతుల్లోకి యెలాపోతుంది? రైతురక్షణ సంఘంయొక్క ప్రత్యేక ఆవశ్యకత ఎందుకు? ఐక్య ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం తమవర్గం చేతుల్లో వుండదేమో



అనీ, తమ అవకాశవాదాన్నీ కొనసాగించబడదనీ భయంతప్ప మరే కారణంవుంది? అలా సాగనప్పుడు తమజేబుల్లో ఒక ప్రత్యేకసంఘం వుండడం అవసరం. అవసరమైనప్పుడు విడిపోయి, తమ ప్రత్యేకసంఘం ద్వారా తమఆటలు కొనసాగించుకోవడానికి వీలుంటుంది. ఆ వుద్దేశ్యంతోనే రంగాగారు రైతురక్షణ సంఘాన్ని ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంతో మిళితంచేయడానికి అంగీకరించలేదు. అదేకారణంతో, దక్షిణభారత కార్మిక-కర్షక ఫెడరేషనును గూడ ఆంధ్రరాష్ట్ర రైతుసంఘానికి అవసరమైనప్పుడు పోటీ ఆయుధంగా వుపయోగించడానికి తమ స్వంతసంఘంగా అభివృద్ధి జేశాడు. జమీన్‌రైతు, ఈనాందార్ల రైతుసంఘాలు — యివి ప్రత్యేకంగా రంగాగారి జేబుసంఘాలు గాకపోయినా, వీటి నాయకులపై రంగాగార్కి తగిన పలుకుబడి వుండేది. కాని యెన్నడూ వారికి ఆంధ్రదేశానికంతకు ఒకే రాష్ట్రరైతుసంఘాన్ని నిర్మించాల్సిన అవసరాన్ని నచ్చజెప్పి, రైతువుద్యమములో ఐక్యతకు తీవ్రంగా కృషిజేయలేదు. అవునులే! ఆవు చేలో మేస్తే దూడ గట్టునయెలావుంటుంది? రైతు నాయకుడనుకొనే రంగాగారికే స్వంతఅవసరాలను తీర్చుకోడానికి జేబుసంఘాలు కావలసివస్తే, ఆయన యితరులకు రైతువుద్యమ ఐక్యతను సాధించడానికి యెలా మార్గదర్శకుడవుతాడు? రంగాగారు తన నాయకత్వ నిర్మాణానికి, భద్రతకు, అద్వితీయమైన (?) వ్యూహాలు పన్నుతూవుంటాడు. వారి సంచిలో యెప్పుడూ లెక్కకుమించిన సంఘాలు, పార్టీలు, పత్రిక ప్రకటనలు, సిద్ధంగా వుంచబడతాయి. రంగాగారి ప్రస్తుతపు 'కిసాన్ కాంగ్రెసు'గూడ అట్టిదే. దాన్నిగూర్చి ఒక్కొక్క సమయంలో ఒక్కొక్కసంఘాన్ని, సరికొత్త ఆయుధాలను వదులుతూవుంటాడు. కాని పాపం అవన్నీ వారి గూడుపుఠాణీగానే వుండిపోయాయి. ప్రజలమధ్యవుండి ప్రజాసమస్యల పరిష్కారానికి పూనుకుంటేగా ప్రజల మద్దతు వచ్చేందుకు! రంగాగారు పైనుంచి యెన్ని అడ్డంకులుపెట్టినా ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం క్రిందినుండి రైతులను ఐక్యపరుచుకుంటూ, రాష్ట్రవ్యాపిత రైతువుద్యమాన్ని నిర్మించగల్గింది. రైతు హృదయాల్లో స్థిరమైనస్థానాన్ని సంపాదించగల్గింది.

## రంగాగ్రూపు విచ్ఛిన్న చర్యలు :

### అ. భా. కిసాన్ సభనుండి విడిపోవుట

రంగాగ్రూపు ఆంధ్ర రైతాంగానికంతకూ ఒకే ఐక్య రాష్ట్ర సంఘాన్ని నిర్మించడానికి అడ్డుపడినప్పటికినీ, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంలో వివిధ రాజకీయ పార్టీలు యుద్ధానికిపూర్వం కలసిపనిజేశాయి. అందులో ప్రధానమైనవి కమ్యూనిస్టుపార్టీ, రంగాగ్రూపు. కొన్ని జిల్లాసంఘాలలో రంగాగ్రూపువారు అధికారంలోవుంటే, కొన్నిటిలో కమ్యూనిస్టులు అధికారంలో వుండేవారు. మొత్తంమీద అన్ని జిల్లాలలోను, రాష్ట్ర రైతుసంఘంలోను అందరూకలసి పనిజేసేవారు. యుద్ధం వచ్చింది; నిర్బంధవిధానం జోరుగా సాగింది; కమ్యూనిస్టులు అనేకమంది నిర్బంధింపబడ్డారు. తక్కినవారు రహస్యంగావుండి పని జేయవలసివచ్చింది. పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి జిల్లా రైతుసంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, - ముఖ్యులందరూ డిటెయిన్ చేయబడుటచే పని మూలబడింది. ఇందువల్ల ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం సామ్రాజ్యవాద యుద్ధదశలో బహిరంగంగా పనిజేయడానికి అవకాశమున్న రంగాగ్రూపువారికి పూర్తిగా హస్తగతమయింది. కృష్ణాజిల్లా రైతుసంఘం మాత్రం యెప్పటివలెనే పనిజేస్తూంది. పశ్చిమ గోదావరి జిల్లా రైతుసంఘాన్ని పునరుద్ధరించడానికి 1941 లో కమ్యూనిస్టులు ప్రయత్నించారు. వారు వున్న స్వల్ప అవకాశంతోనూ రైతుసంఘ సభ్యులను జేర్పించడానికి ప్రయత్నించారు. కాని రాష్ట్ర రైతుసంఘంలో అధికారమందున్న రంగాముఠా సభ్యత్వ పుస్తకాలు యివ్వలేదు. పాత పుస్తకాలపై చేర్పించి, డబ్బు రాష్ట్రసంఘానికి పంపితే, సభ్యత్వాన్ని గుర్తించ నిరాకరించింది. ఇంతేగాక, రాష్ట్ర రైతుసంఘం అచ్చువేసే సభ్యత్వఫారాలనుతప్ప గుర్తించమని ఒక తీర్మానం ప్యాసుజేసి, కమ్యూనిస్టులు స్థానిక సంఘాలలో పలుకుబడి కలిగివున్నచోట్లకు రశీదు పుస్తకాలు యివ్వడంలో అనేక అభ్యంతరాలు కల్పించసాగింది. ఈ సందర్భంలో ఒక సంగతి జ్ఞాపకంచేయాలిసిన అవసరముంది. రాష్ట్ర రైతు సంఘంపై రంగాగ్రూపు అధికారాన్ని స్థాపించుకొనకపూర్వం జిల్లాసంఘాలే తమ సభ్యత్వఫారాలను అచ్చువేసుకునేవి. ఈ విషయమై ఎట్టి తగాదాలు అప్పుడు రాలేదు. రంగాగ్రూపు యీ కొత్త నిబంధన పెట్టడం రాష్ట్ర రైతుసంఘాన్ని తమ హస్తాలలో చిరస్థాయిగా ఉంచుకోడానికే అనుట స్పష్టం.



1942 జూన్‌లో కమ్యూనిస్టు డిటెన్యూలు విడుదల చేయబడ్డారు. కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగడంతో బహిరంగంగా పనిజేసే అవకాశాలువచ్చాయి. వెంటనే కమ్యూనిస్టులు తమ తమ జిల్లాలలో రైతు వుద్యమాన్ని పునరుద్ధరించడానికి పూనుకున్నారు. ఇది రంగాగ్రూపుకు కంటకంగా కన్పించింది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో రైతు వుద్యమముతో సంబంధంలేనివారు ఆర్గనైజర్లుగా నియమించబడ్డారు. కమ్యూనిస్టులు అందుకు అసమ్మతి తెలియపర్చారు. కాని రైతువుద్యమ శ్రేయస్సుకొరకు, ఐక్యతను కాపాడడానికి, వారిక్రిందనే పనిజేయడానికి పూనుకున్నారు. ఆర్గనైజర్లను సభ్యత్వ పుస్తకాలు తెప్పించమని కోరారు. ఈ ఆర్గనైజర్లు యెన్నిజాబులు వ్రాసినా రాష్ట్ర రైతు సంఘం సభ్యత్వ పుస్తకాలు పంపలేదు. విసిగివేసారి, అఖిల భారత కిసాన్ సభకు అప్పీలు చేయసాగారు. కమ్యూనిస్టుల ఆఫీసులో వున్న కృష్ణాజిల్లా రైతుసంఘం కూడ సభ్యత్వ పుస్తకాలకు వ్రాసింది. రాష్ట్ర రైతుసంఘ అధ్యక్షుడు కాలయాపన చేయసాగాడు. చివరకు ఈ సంవత్సరంలో సభ్యత్వం జేర్పించడం ఆపుజేయాలని తామభిప్రాయపడుతున్నామని తెలిపారు. దీనిపై కృష్ణాజిల్లా రైతుసంఘంకూడ అఖిలభారత కిసాన్‌సభకు అప్పీలుజేసింది. కార్యదర్శి స్వామి సహజానంద తనకువచ్చిన కంప్లెయింటులు రాష్ట్ర రైతుసంఘానికి తెలుపుతూ, సభ్యత్వపుస్తకాలు పంపమని ఒత్తిడితెచ్చాడు. కృష్ణాజిల్లా రైతుసంఘానికి రాష్ట్రఆఫీసు వెంటనేఅందజేయలేకపోయినచో, సభ్యత్వపుస్తకాలు అచ్చు వేయించుకోవచ్చునని అనుమతి యిచ్చాడు.

ఆ సంవత్సరం రైతుసంఘ సభ్యులను చేర్పించే గడువు డిశెంబరు 31 తో అంతమవుతుంది. అందుచే అన్ని జిల్లాలనుండి కమ్యూనిస్టులు సభ్యత్వ పుస్తకాలకు తొందరజేస్తున్నారు. అఖిలభారత కిసాన్‌సభ అధ్యక్ష, కార్యదర్శులు సభ్యత్వపుస్తకాలు అందరికీయివ్వమని ఒత్తిడిజేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సమావేశమైన ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ వర్కింగుకమిటీలో అధికారంలోవున్న రంగాముఠా యీవిధంగా తీర్మానించింది:

"రాష్ట్రవర్కింగుకమిటీ ప్రస్తుత అసాధారణ జాతీయ సంక్షోభం వల్లనూ, ఎట్టి పౌరసత్వ హక్కులు లేకపోవడంవల్లనూ, కిసాన్‌సభ కాన్‌స్టిట్యూషన్ అంతటినీ రద్దుచేయాలనే నిర్ణయానికి వచ్చింది. నెల్లూరు వెంకట్రామానాయుడుగారిని రాష్ట్రయేజెంటుగా నియమించింది. అవసర

మైనచోట జిల్లాఏజెంట్లను, తనతరువాత రాష్ట్ర ఏజెంటును నియమించ డానికి వారికి అధికారమివ్వబడినది."

భారత రాజకీయాలలో ప్రజాసంస్థలు నిరంకుశాధికారులచే నిషేధించబడటం, బహిరంగంగా పనిజేసే అవకాశం లేకపోవడం సాధారణ విషయమే. కాని యీవిధంగా తమంతట తామే కాన్‌స్టిట్యూషన్ రద్దుచేసికోవడం విచిత్రమైనవిషయం. బానిస భారతదేశంలో పౌరసత్వ హక్కులు మృగ్యమనుగుట నేడు మనకుక్రొత్తగాదు. అందులోనూ యుద్ధం వచ్చాక డిఫెన్సు ఆఫ్ ఇండియా ఆక్టుక్రింద సర్వాధికారాలు పోలీసుల హస్తగతమయినమాటగూడ నిర్వివాదాంశమే. అయినా రంగాగ్రూపు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ నిర్మాణాన్ని రద్దుజేసినప్పటికీ కమ్యూనిస్టులు, తదితర ప్రజాసేవకులు రైతులమధ్య ప్రజాసేవజేసి, ఆంధ్రరైతువుద్యమాన్ని యిదివరకుకంటె యెన్నోరెట్లు హెచ్చుగా నిర్మించారు. పాజిటివ్ కార్యక్రమము తీసుకుని, బహిరంగంగా పనిజేసే అవకాశాన్ని ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం సంపాదించింది. అలాంటప్పుడు పౌరసత్వ హక్కులు లేకపోవడం, జాతీయ సంక్షోభం యేర్పడడం అనేవి రంగాగ్రూపు తమ విచ్ఛిన్న చర్యలను కప్పిపుచ్చుకోడానికి చెప్పిన సాకులుమాత్రమే. అసలు రహస్యమేమంటే, సభ్యత్వం జేర్పించి, యెన్నికలుజరిగితే రాష్ట్ర రైతుసంఘము తమ ఆధీనంనుండి తప్పిపోతుందనే భయంతో రంగాగ్రూపు సభ్యత్వం చేర్పించ నిరాకరించింది. అందుకు అఖిలభారత రైతుసంఘం ఒత్తిడిచేస్తే, దానినుండి రాష్ట్ర రైతుసంఘం సంబంధం తెంచుకోవాలని తీర్మానించి, అఖిలభారత కిసాన్‌సభనుండి విడిపోయింది. రైతుసంఘం సక్రమముగా పనిచేస్తే తమ చేతులలోనుంచి పోతుందనే భీతితో రైతుసంఘాన్నే రద్దుచేసి, యేజెంటును నియమించింది.

ఈ రహస్యాన్ని బయటపెట్టకుండా, అఖిలభారత కిసాన్‌సభ అవలంబించే పంధా జాతీయ విద్రోహపంధా గాబట్టి, దానినుండి విడిపోతున్నామని దుష్ప్రచారం చేయసాగింది. ఆగస్టు సంఘటనలప్పుడు విధ్వంసక కార్యక్రమాన్ని సాగించుటద్వారా కాంగ్రెసు యంత్రాన్ని వశపర్చుకోడానికి అవకాశం లభించిందని భావించింది. కాని తదభీష్టాన్ని నెరవేర్చుకోవాలంటే అఖిలభారత కిసాన్‌సభలో వుంటే సాధ్యంగాదు. ఎందుచేతనంటే, విధ్వంసక కార్యక్రమముద్వారా స్వాతంత్రోద్యమము బలహీనపడుతుందని



దేశరక్షణకొరకు, కాంగ్రెసు నాయకుల విడుదలకొరకు పాటుబడుట ద్వారాను, ఆహారకరువు వగైరా ప్రజాసమస్యలను పరిష్కరించడానికి పూనుకోవడంద్వారాను, స్వాతంత్ర్యోద్యమాన్ని ముందుకు తీసుకుపోగల్గుతాం. కాంగ్రెసు-లీగు ఐక్యతను నిర్మించుటద్వారానే జాతీయప్రభుత్వాన్ని సాధించుతామని స్పష్టంగాప్రకటించి, ఆపాలసీతో ప్రజలమధ్య పనిజేస్తాం. అలాంటప్పుడు అఖిలభారత కిసాన్‌సభద్వారా తన విధ్వంసక కార్యక్రమాన్ని, కాంగ్రెసును వశపర్చుకోవాలనే అవకాశవాదాన్ని, కొనసాగించుకోవడం అసంభవం. అఖిల భారత కిసాన్‌సభనుండి రంగాగ్రూపు విడిపోవడంలోవున్న రహస్యం అది—

## రంగాగ్రూపు విచ్ఛిన్నచర్యలు — పోటీ రైతుసంఘాలు

రంగాగ్రూపు గావిస్తున్న విధ్వంసక కార్యక్రమాన్ని కాంగ్రెసువాదులు అనుసరించడంలేదని తెలుసుకుని, ప్రజావుద్యమాలను కాంగ్రెసు పేరుతో చీల్చాలనే నినాదంతో బయలుదేరారు. పోటీ రైతుసంఘాలను స్థాపించడం ప్రారంభించారు. విధ్వంసక కార్యక్రమముద్వారా కాంగ్రెసు యంత్రాన్ని వశపర్చుకోజాలక పోవడంవలన కాంగ్రెసుపేరుతో పోటీ సంఘాలుపెట్టి, కాంగ్రెసులో తమ ముఠాను బలపర్చుకోడానికి ఆశించుతున్నారు. ఈవిధంగానైనా కాంగ్రెసులో స్థానాన్నిసంపాదించాలని అభిలషిస్తున్నారు. ఇందుకు ప్రతిబంధకములుగా వున్న రైతుసంఘం వగైరా ప్రజావుద్యమాలను విచ్ఛిన్నంచేయడానికి పూనుకున్నారు.

రంగా జైలునుండివచ్చి మూడుమాసాలైనది. వీరు వచ్చినతరువాత రైతులోకంలో కలకలాన్ని కలిగించారు. వీరు తమ కొత్త నినాదాలతో బయటకువచ్చారు. వీరి ప్రధాన నినాదాలు ఇవి. రైతులకు స్వతంత్ర వర్గసంస్థ అవసరములేదు. రైతులకు ప్రత్యేకజెండా — ఎర్రజెండా వుండనవసరములేదు; రష్యాలో రైతులు బాధపడుతున్నారని, రష్యాకు వ్యతిరేక ప్రచారమూ, ఇంకా ఎన్నో విపరీత రాజకీయ నినాదాలూ యిస్తున్నాడు. అందుచేత వీరి నినాదాలను రైతాంగమూ, దేశభక్తులూ, రైతుసేవకులూ ముందు అర్థంచేసుకోవాలి.

రైతుసంఘాలు బాల్యదశలోనే అనేక వ్యతిరేకశక్తులను ఎదుర్కోవలసివచ్చింది. రైతులకు సంఘాలా? అని జమీందారులూ, ప్రభుత్వమూ,

స్థానిక పెత్తందారులూ, వ్యతిరేకించారు. కొంతమంది కాంగ్రెసువాదులలో కూడా అనుమానాలు కలిగాయి. వ్యతిరేకించారుకూడా. రైతుల జన్మ హక్కుకే సవాలు వచ్చింది. 1937 లో కాంగ్రెసు అధ్యక్షులైన పండిట్ జవహరిలాల్ నెహ్రూ రైతులు ప్రత్యేకసంఘాలు పెట్టుకోవచ్చునని స్పష్ట పరుస్తూ ఒక దీర్ఘమైన స్టేటుమెంటు యిచ్చాడు. దానిలో ఈవిధంగా తెల్పబడింది: "రైతుసంఘాలుండగూడదని మనం చెప్పలేము. అట్లు చెప్పుట కాంగ్రెసుయొక్క స్పష్టమైన పాలసీకి విరుద్ధము. సిద్ధాంతరీత్యా అది తప్పు. రైతుసంఘాలు వద్దని తలచినచో, అది దేశంలో సజీవమై వున్న వుద్యమానికీ, చైతన్యానికీ విరుద్ధము. మరిన్ని రైతుసంఘాలు కాంగ్రెసులో ఒకభాగంగా వుండాలనీ, ప్రతిరైతుసంఘ సభ్యుడూ కాంగ్రెసు సభ్యుడుగా ఉండాలనీ చెప్పలేము. అట్లు చెప్పడం తప్పు. కాంగ్రెసులోనే భాగంగా వుండాలంటే, ఇక రైతుసంఘాలెందుకు? ఇంతేగాదు అఖిలభారత చరఖాసంఘమూ, గ్రామపరిశ్రమల సంఘములకువలె రైతుసంఘములను నిర్మించలేము. వాటికిపెట్టినహద్దులవలె రైతుసంఘములకు హద్దులుపెట్టినా, ప్రత్యేక రైతుసంఘాల నిర్మాణాన్ని అవి ఆటంకపరచలేవు. అట్లుపెట్టే హద్దులు రైతుసంఘాలను కాంగ్రెసుకు దూరంచేయడానికీ, కాంగ్రెసును విరోధభావంతో చూడడానికీ మాత్రమే వుపయోగపడతాయి." (1937)

మరోచోట ఇట్లాచెప్పారు: "పారిశ్రామిక కార్మికులుగానీ, రైతులు గానీ, స్వతంత్రంగా సంఘాలను నిర్మించుకోవడానికి స్వతస్సిద్ధమగు హక్కును కలిగివున్నారు కలిగివుండాలికూడా. ఇది కాంగ్రెసు పదేపదే అంగీకరించిన ప్రాథమికహక్కు. ఇందులో వాదోపవాదాలకు తావులేదు."

1938 లో హరిపుర కాంగ్రెసులోకూడా రైతుసంఘాల ప్రత్యేక హక్కును గుర్తిస్తూ ఒక తీర్మానం చేయబడింది. కాంగ్రెసుచే ప్రత్యేక రైతుసంఘాల నేర్పరచుకొనే హక్కును గుర్తింపజేయడానికై పోరాడిన ప్రముఖులలోనూ, రైతుసంఘాల నేర్పరుచుటకు పూనుకొన్నవారిలోనూ, రంగాగారుకూడా ఒకరు. 1928 నుండీ ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము, 1935 నుండీ అఖిలభారత రైతుసంఘమూ, స్వతంత్ర వర్గసంస్థలుగా అభి వృద్ధి చెందినాయి. ప్రజలముందు పదిసంవత్సరాలుగా పెరిగిన బ్రహ్మాండ మైన రైతు వుద్యమచరిత్ర ప్రత్యక్షంగావుంటే, రంగాగారు రైతుసంఘా



లను రద్దుచేయడం, స్వతంత్ర సంఘాలుండగూడదనడం, కాంగ్రెసుకు అనుబంధసంఘాలుగా వుండాలనడములలోని భావములుఏమిటి? దాని ఫలితాలు ఏమిటి?

రైతుసంఘము ప్రత్యేకవర్గసంస్థ అది రాజకీయపార్టీగాదు. భిన్న రాజకీయాశయములు గలవారికి ఇందులో తావుంది. కులమత విచక్షణ లేదు. ధనిక-బీద రైతు అనే భేదంలేదు. మొత్తం రైతాంగాన్ని ఐక్య పరచి, రైతుసంఘము రైతులందరికీ బలమైన స్వతంత్ర వర్గసంస్థగా పెంపొందుతోంది. మనఆంధ్రరాష్ట్రాన్నితీసుకోండి. లేక బెంగాలు, పంజాబు మున్నగు యితర రాష్ట్రాలను తీసుకోండి. భిన్నదృక్పథాలు గలిగిన రైతు లంతా దీనిలోవున్నారు. మన రాష్ట్రములో కాంగ్రెసు నాయకత్వాన్ని అంగీకరించేవారూ, కమ్యూనిస్టుపార్టీ అభిమానులూ, జస్టిస్‌పార్టీ అభిమా నులూ, ఏ రాజకీయాలులేని రైతులు, ప్రముఖులు—అన్నిరకాలవారు మన రైతుసంఘములో వుంటూవచ్చారు; వున్నారు పంజాబులో సిక్కులు, మహమ్మదీయరైతులు, హిందూరైతులు వున్నారు. బెంగాలులో ముస్లిం లీగ్ రాజకీయ నాయకత్వాన్ని అంగీకరించేవారు, కాంగ్రెసు, కమ్యూనిస్టు, హిందూమహాసభల నాయకత్వాన్ని అంగీకరించే రైతులు రైతుసంఘా లలో వున్నారు. అందుచేతనే ఈనాడు భారతదేశంలో ఐక్యరైతు వుద్య మాన్ని నిర్మించడానికి అవకాశం కలిగింది. మొత్తం రైతాంగమునంతటినీ ఐక్యపరచి, బలమైన విప్లవ రైతుఉద్యమాన్ని నిర్మిస్తూంటే రంగాగారి నినాదాలు దేనికి దారితీస్తున్నాయి? రైతువుద్యమాన్ని చీల్చడానికీ, రైతులు ఒక స్వతంత్రశక్తిగా ముందుకుపోకుండా అడ్డుకట్ట వేయడానికీ, జాతీయో ద్యమములో చీలికలు కలుగజేయడానికీ కాదా?

కాంగ్రెసు సభ్యులుగా వున్నవాళ్లే రైతుసంఘములో వుండాలనే రంగానినాదాలు తీసుకుంటే రైతులలో ఏకొద్దిమందినోజేర్చి ముఠాకట్టడ మవుతుంది. బెంగాలు, పంజాబు మున్నగు రాష్ట్రాలలోవున్న కోట్లకొలది ముస్లిం రైతాంగమును-లీగ్‌నాయకత్వమును అంగీకరించే రైతాంగమును జారవిడుచుకోవలసిందేగదా? మహారాష్ట్రంలో, మధ్యరాష్ట్రాలలో హిందూ మహాసభ వెనుకవున్న రైతాంగమునుకూడా జారవిడువాలి. రాజకీయ జ్ఞానములేక, ఆర్థికకారణాలతో బాధపడుతూ, వెనుకబడివున్న రైతాంగము ముందుగా కాంగ్రెసులో చేరాలనేటప్పటికి వెనుకంజవేస్తారు. అందువల్ల వారు రైతుసంఘములోనికిరారు. మన రాష్ట్రములోకూడ జస్టిస్‌పార్టీకి

బలమున్న కేంద్రాలలో రైతాంగము ముందుగా కాంగ్రెసు సంఘములో చేరదు. అందుచేత రైతాంగాన్నంతటినీ రైతుసంఘాలలోనికి తీసుకు రాలేము. అన్నిపార్టీలూ ఈ పద్ధతిని అవలంబిస్తే మన రైతువుద్యమం ముక్కలై పోతుంది. ప్రతి రాష్ట్రము, ప్రతిజిల్లాలో కాంగ్రెసు రైతు సంఘాలూ, కమ్యూనిస్టు రైతుసంఘాలూ, లీగ్ రైతుసంఘాలూ, హిందూ మహాసభ రైతుసంఘాలూ, జస్టిస్‌పార్టీ రైతుసంఘాలూ ఏర్పడతాయి.

ఈవిధంగా రైతాంగము చీల్చబడడమును రైతులుగానీ, రైతు వుద్యమ శ్రేయోభిలాషులుగానీ, అంగీకరించరు. రాజకీయ పార్టీలన్నీ నీవెంత అంటే నీవెంత ? అనుకుంటూ, రైతాంగాన్నీ, ప్రజానీకాన్నీ వాటి గతికి వాటిని వదలినరోజులలోగూడా రైతుసంఘాలు పక్షవిచక్షణలేకుండా, మత, కుల విచక్షణలేకుండా, ఒక్క రైతాంగానికే గాకుండా, ప్రజానీకాని కంతటికీ సేవచేయగలిగాయి కరువు కాటకాలబారి పడకుండా ప్రజల ప్రాణాలను కాపాడగలిగాయి.

ఆంధ్రలో ఈనాడు మనం 2వేల గ్రామాలకు సంబంధించిన ఈనాం బిల్లును సాధించగలిగాం. ఇర్రిగేషన్ ఆక్టును ప్యాసుచేయించగలిగాం. బంజరుభూములను సాగుకు యిప్పించడం, ప్రాజెక్టులు నిర్మించడం, కాలువలను మరమ్మతు చేయించడం, లక్షలకొలది రూపాయల ఎరువులూ, వ్యవసాయ పనిముట్లూ యిప్పించడం, మొదలగు విజయాలను అనేకంగా సాధించాం. ఈనాడు రాష్ట్రరైతు సంఘములో లక్షా డెబ్బదివేలమంది సభ్యులున్నారు; భిన్న రాజకీయ దృక్పథాలు గలవారున్నారు.

రంగా ఈనాడుయిచ్చిన నినాదాలు అమలుజరిగితే మన దేశపరిస్థితి మరొకవిధంగా వుండేదిగాదా ? రైతాంగము చీలికలై, ఒక్కొక్కముఠా ఒక్కొక్క పార్టీక్రిందకుపోతే మన రైతువర్గముకు భవిష్యత్‌లేకుండా నాశనమవ్వడమేగాదు జరిగేది, దానితోపాటు జాతీయోద్యమముగూడా బలహీనపడుతుంది. కలసివుండి, ఐక్యతతోఆలోచించి, దేశస్వాతంత్ర్యము కొరకు పాటుపడగలముగాని, ఒకవర్గము — తనలోతాను దెబ్బలాడుకునే వర్గము ఐక్యతతో పాటుబడి దేశస్వాతంత్రానికై, జాతీయోద్యమాన్ని బలపరచగలదా? స్వాతంత్రముకై కలసి దెబ్బగొట్టగలమా? రాజకీయ చైతన్యముతో కాంగ్రెసును ఎలా బలపరచగలుగుతాం? జాతీయోద్యమాన్ని



బలపరచడమూ, స్వాతంత్ర్యమువైపుకు ప్రయాణముచెయ్యడమూ ప్రతి వర్గసంస్థా, ప్రజాసంస్థల ఆశయాలు. వర్గ ఐక్యతను కాపాడుకుంటూ, స్వాతంత్ర్యముకొరకు శక్తికొలది పాటుపడడమే వర్గసంస్థల ఆశయం.

స్వతంత్రవర్గ సంస్థలో సంఘటితమవుతూ రైతాంగము బ్రహ్మాండమైన, ప్రధానరాజకీయశక్తిగా పెంపొందుతున్న సమయంలో రంగా గారు రైతులకు ప్రత్యేక, స్వతంత్ర, ఐక్య వర్గసంస్థ అవసరములేదని నినాదాలు యివ్వడం రైతువర్గానికి ద్రోహం చెయ్యడమేగదా! దినదిన ప్రవర్ధమాన మవుతున్న విప్లవ రైతువుద్యమాన్ని వెన్నుపోటు పొడవడమేగదా! వీరు మనలను 1942 లో నట్టేటిలో ముంచినసంగతి మన రైతాంగమంతా మర్చిపోతుందా ?

## రైతుజెండాకు రంగాగారి స్వస్తి!

ప్రపంచమంతటా ఎర్రజెండా పీడితప్రజల జెండాగా అంగీకరింపబడింది. కార్మిక కర్షక సౌభ్రాతృత్వాన్ని తెలిపే జెండాగా అంగీకరింపబడింది. మన రైతుసంఘపుజెండా చిరకాలమునుండీ మన వర్గచిహ్నముగా వుపయోగిస్తున్నాం. అఖిలభారత కిసాన్‌సభ 1937 అక్టోబరు 27, 28 తేదీలలో కలకత్తాలో రంగాగారి అధ్యక్షతక్రింద సమావేశమై ఎర్రజెండాపై తీర్మానము చేసింది. ఎర్రజెండాక్రింద రైతుసంఘము నడవాలంది. ఎర్రజెండా రైతులజెండా అంది. స్వాతంత్ర్యముకొరకుజరిగే సామ్రాజ్యవ్యతిరేక పోరాటమునకు జాతీయచిహ్నముగా జాతీయజెండాను అంగీకరించాలని తీర్మానించింది. పండిత జవహరిలాల్ నెహ్రూకూడా ఎర్రజెండాను వర్గచిహ్నముగా అంగీకరించారు. కార్మిక కర్షక సౌభ్రాతృత్వ సూచకంగా అంగీకరించారు.

ఎర్రజెండాను భారత రైతాంగమంతా తమ జెండాగా, తమ వర్గచిహ్నముగా భావిస్తోంది. ఈ జెండా అనేకవేల గ్రామాలలో ఎగురుతోంది. అనేక లక్షల సభలలో, సమావేశాలలో ప్రముఖస్థానం వహిస్తోంది. ఈ జెండాక్రిందనే కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారి నాయకత్వంక్రింద రెండువేలమైళ్ళు నడచి ఆంధ్ర రైతాంగాన్ని సమీక

రించాం. మునగాల, కాశీపట్నం, మందసా పోరాటాలు ఈ జెండాక్రిందనే జరిగాయి. ఈ జెండాను నిలబెట్టడానికి, ఈ జెండా ఆశయంకొరకు అనేకమంది రైతుపుత్రులు ఆహుతి అయ్యారు. వారిపేరుతో ఈ జెండాను నిలబెట్టడానికి మనం ప్రతిజ్ఞ తీసుకున్నాం. మన వర్గచిహ్నము, మన జీవితచిహ్నము అయిన ఎర్రజెండాను దింపుటకు అంగీకరించడమంటే రైతువర్గ అస్థిత్వాన్ని కాదనడమన్న మాట. ఈ జెండాను రంగాగారు దించాలంటున్నాడు.

## సోవియట్ వ్యతిరేకప్రచారం

రంగాగారు యింతటితో ఆగలేదు. నిన్న మొన్నటివరకూ వ్యాసాలలో, ఉపన్యాసాలలో రష్యాను తారాపథానికెత్తిన రంగా ఈరోజున ఆకస్మికంగా సోవియట్ రష్యాపై విరుచుకుపడ్డాడు. రష్యాలో రైతులు బాధపడుతున్నారట; సంఘము పెట్టుకునే హక్కు లేదట రైతులకు. పాపం తలకుమించినపని పెట్టుకున్నారు రంగాగారు. ఎవరికి 1945 లో ఈ అబద్ధాలుచెప్పి భ్రాంతులు గలిగించి ఆకర్షించాలనుకున్నారో ! గత 27 సంవత్సరాలనుండి పెట్టుబడిదారులూ, హిట్లరు మిలిటరీ యంత్రమూ చేయలేని పనికి పూనుకున్నాడు రంగాగారు. విశ్వమానవకోటి సోవియట్ రష్యా యొక్క విజయగానమును చేస్తోంది. ఆ గానములో రంగాగారి రోదన ఖూనీ అవుతుంద. ఈనాడు ప్రత్యేకంగా రష్యానుగూర్చి చెప్పనవుసరం లేదు. రష్యాయొక్క ఈనాటి ప్రత్యక్షచరిత్రయే నిదర్శనము. అలాంటి రష్యాలో రైతులు సంఘాలుపెట్టుకునే హక్కుకూడా లేకుండా నానా అవస్థలూ పడుతున్నారంటాడు రంగా.

సోవియట్ యూనియన్‌లో రైతుల స్థితిగతులను వివరించడానికి ఇది తావుకాదు. ప్రజాశక్తి కార్యాలయం ప్రకటించిన 'సోవియటు రైతు' అనే పుస్తకంలో పూర్తివివరాలున్నాయి. దానిని చదివితే సోవియట్ రష్యాలో రైతులెంత వున్నతస్థితిలో వుంది అర్ధమవుతుంది.

# రైతుసంఘాలు

★

## గాంధీజీ — రంగా సంభాషణలు

ప్రొఫెసర్ రంగా ఈమధ్య ఆంధ్రరాజకీయరంగంలో ఒకగాలిదుమారాన్ని లేపాడు. కాంగ్రెసుకు అనుబంధసంస్థగా అఖిలభారత కిసాన్ కాంగ్రెసును నిర్మించుటకు గాంధీజీ అంగీకరించాడని యీయన చాటిస్తున్నాడు. కాని, గాంధీజీతో ఈయనయొక్క సంభాషణల పూర్తిపాఠం ప్రకటింపబడుటతో ఈయన ప్రచారంలోని బండారం బయటబడ్డది. గాంధీజీ పేరుతో తన అవకాశవాదపుటెత్తులకు కాంగ్రెసువాదుల సహకారాన్ని సంపాదించుటకెట్టి అబద్ధాలాడుతున్నాడో తెలిసిపోయింది.

అసలీసంభాషణలు ప్రకటించబడుటకుద్దేశింపబడలేదు. కాని రంగాగారు కొన్నిభాగాలను ప్రకటించడం, గాంధీజీపేరుతో అనేక ప్రకటనలు చేస్తూరావడంవల్ల శ్రీ ప్యారీలాలుగారు సంభాషణల పూర్తిపాఠాన్ని ప్రకటించవలసివచ్చింది. అయితే రంగాగారు కొన్నిభాగాలను మాత్రమే యెందుకుప్రకటించాడంటే : పూర్తిపాఠాన్ని ప్రకటిస్తే, అఖిలభారత కిసాన్ కాంగ్రెసును నిర్మించే ప్రయత్నముకు ఎవ్వరూ ఊతయివ్వరని. కొన్ని భాగాలనుమాత్రం ప్రకటించి, గాంధీజీపేరుతో ఇతరములన్నీచెప్పవచ్చునని ఊహించాడు. అందుచేతనే ఈసంభాషణలగూర్చి "అన్నివివరములలోకీ ఇప్పుడుపోజాలముగదా!"అని తనప్రకటనలో (జమీన్‌రైతు ది 15-12-44) తెల్పాడు.

సంభాషణల పూర్తిపాఠాన్ని చదివినవారికి మొట్టమొదటగాతట్టేది "అఖిలభారత కిసాన్ కాంగ్రెసు"ను గూర్చి రంగాగారుచేసే ప్రకటనలు. ది 9-12-44 ఆంధ్రప్రభలో ఈయనచేసిన ప్రకటనలో మొదటి వాక్యంలో "జాతీయస్వాతంత్ర్యమును ఆమోదించి, ఆ స్వాతంత్ర్యంకోసమై పోరాడుతున్న కాంగ్రెసుసంస్థలో విశ్వాసమున్నవారినే అఖిలభారత కిసాన్ కాంగ్రెసులో ప్రాథమికసభ్యులుగా జేర్చుకొనే పద్ధతిపై, అఖిలభారత కిసాన్ కాంగ్రెసును పునర్నిర్మించుటకు గాంధీజీ అంగీకరించారు" అని చెప్పాడు. కాని ప్యారిలాల్‌గారి ప్రకటనను ఎన్నిసార్లు తిరగవేసిచూచినా

సరే, గాంధీజీ అందులకంగీకరించారనిగానీ, అసలు అఖిలభారత కిసాన్ కాంగ్రెసు పూసే రంగాఎత్తినట్లుగానీ కన్పించదు. అయినా, రంగా వర్ధా నుండి తిరిగివచ్చినపిమ్మట ప్రతి వ్యాసంలోనూ అఖిలభారత కిసాన్ కాంగ్రెసును నిర్మించుటకు గాంధీజీ అంగీకరించాడని పచ్చిఅబద్ధం చెప్పుటకు వెనుకంజవేయడంలేదు.

గాంధీజీ చెప్పనిదానిని చెప్పినట్లుగా రంగాగారెందుకు ప్రచారం చేస్తున్నాడో చూడాలి. రంగా అఖిలభారత కిసాన్‌సభకు పోటీగా అఖిల భారత కిసాన్ కాంగ్రెసును జేబులోనుంచి బైటకితీశాడు. దానికి నామ రూపాలున్నవి. జీవం అసలేలేదు. ఇటువంటిదానికి కాంగ్రెసువాదుల సహకారాన్ని సంపాదించుటకై తంటాలుపడుతున్నాడు. అందుచే, తను చెప్పితే ఎవ్వరూ ఖాతరుచేయరని గాంధీజీపేరును వుపయోగించుకుంటున్నాడు. గాంధీజీయొక్క ఉత్తమోత్తముడైన శిష్యుడుగా వేషంవేస్తున్న ఈయన హిమాలయపర్వతమంతటి అబద్ధం ఆడడానికికూడా జంకడంలేదు.

రంగాగారు దాదాపు ప్రతిఉపన్యాసవేదికనుండీ అఖిలభారత కిసాన్ సభను తిడుతున్నాడు. 1942 కాంగ్రెసు పోరాటాన్ని అది వెన్నుపోటు పొడిచిందంటున్నాడు. అందుకే తాను దానినుండి విడిపోయానంటున్నాడు. అయితే యీవిషయాన్ని గాంధీజీతో ఎందుకుమాట్లాడలేదు ? అందుకు కారణం స్పష్టమే. 1942 సంఘటనలు కాంగ్రెసుపోరాటం అని గాంధీజీ ముందు అనడానికి ఆయనకు దమ్ములులేవు. కాంగ్రెసు ప్రారంభించని పోరాటానికి, అఖిలభారత కిసాన్‌సభ ద్రోహంచేసి, కాంగ్రెసును వెన్నుపోటుపొడిచిందేముంది ?

అయితే గాంధీజీ ఆంధ్రలో రైతుసంఘాల నిర్మాణాన్ని అంగీకరించాడే అన్న విషయంరావచ్చు. గాంధీజీ ఎందుకు దాని నంగీకరించిందీ చూడాలి. రంగాగారు "కాంగ్రెసుయొక్క రాజకీయ నాయకత్వాన్ని అంగీకరించే కిసాన్ కాంగ్రెసును నిర్మించుటలో హానిఏముంది?" అని అడిగాడు. గాంధీజీ ప్రత్యేక రైతుసంఘాల నిర్మాణానికి అంగీకరించలేదు. అవి కాంగ్రెసును ఆక్రమించుకోవడాని కేర్పరుపబడే సంఘాలుగా భావించాడు. రంగాయొక్క పాతచరిత్రను గుర్తుంచుకొని గాంధీజీ ఈవిధంగా నిరాకరించాడు. అందుచేత రంగాగారు తన ధోరణినిమార్చి "నిజమే. ఇదివరకు అలాగేచేశాను. కాని 1929 పిమ్మట బుద్ధినిమార్చుకున్నాను. కాంగ్రెసును ఆక్రమించుకుంటారనే భయం లేకుండా వుండగలందులకై కాంగ్రెసు సభ్యులుగా వున్నవారినే రైతుసంఘ సభ్యులుగా వుంచుతాను" అన్నాడు. వెంటనే ప్రతివారికీతట్టే సందేహమే గాంధీజీకికూడా తట్టింది. "కాంగ్రెసు సభ్యులే రైతుసంఘ సభ్యులైతే, వేరే రైతుసంఘాలెందుకు?" అని గాంధీజీ రంగాగారిని ప్రశ్నించాడు. రంగా దానికి ఈవిధంగా చిత్రమైనజవాబు యిచ్చాడు. "కొందరు కాంగ్రెసువాదులు మేము కాంగ్రెసులోకి రావడాన్ని శంకిస్తారు. మా నిజాయితీని నమ్మరు. మేము వారి అధికారాన్ని గుంజుకోవడానికి వస్తున్నామనుకుంటారు. అందుచే కాంగ్రెసు రాజకీయ నాయకత్వాన్ని వప్పుకుంటూ, రైతుల ఆర్థికసమస్యలపై పనిచేసే ప్రత్యేకవర్గ సంఘమును ఏర్పరచాలని కోరుతున్నాను" అన్నాడు. రంగా తన్ను ఇతర కాంగ్రెసువాదులెలా చూచేదీ బాగా గ్రహించేవున్నాడు. తన్ను వారు విశ్వసించరనే భయంవుంది. కాని తన స్వంత కిసాన్‌కాంగ్రెసుకు, జాతీయ కాంగ్రెసుయొక్క రక్షణకావాలి. అందుచేత ప్రత్యేకంగా వుంటూనే కాంగ్రెసు నాయకత్వంక్రింద వుంటానంటున్నాడు.

రంగాగారు ఈ ప్రతిపాదనలలో తనస్థానాన్ని భద్రపరచుకోవడానికి ప్రయత్నిస్తూవున్నట్లు గోచరిస్తూనేవుంది. అందుచేతనే గాంధీజీకి అవి నచ్చలేదు. గాంధీజీ ఎలా జవాబిచ్చాడో చూడండి "కాంగ్రెసు నాయకత్వం క్రింద పనిచేస్తానంటూ, ఆదేసమయంలో ప్రత్యేక స్వతంత్రసంఘాన్ని నడుపుతానంటావు. ఈచిక్కుదారులు నాకేమీతెలియడంలేదు. నేనొక్కటే సూటిగా చూస్తున్నాను. ఈ ప్రత్యేక రైతుసంఘాన్నిగూర్చి అర్థంచేసుకోలేక అమాయకులగు రైతులు కంగారుపడతారు. ఇటువంటిసంఘాలే పెట్టాలంటే, కాంగ్రెసుకుబయటగా వుండడమే మంచిది."

గాంధీజీ యింతవరకు ప్రత్యేక రైతుసంఘాలనుగానీ, కాంగ్రెసు నాయకత్వాన్ని వప్పుకుంటూనే, ఇంకో పెత్తనంక్రింద వుండే రైతుసంఘాలనుగానీ, వ్యతిరేకిస్తూ వచ్చారు స్వతంత్ర వర్గసంఘాలనుగూడా గాంధీజీ వ్యతిరేకించడాన్ని మేము అంగీకరించము. కాంగ్రెసు ప్రత్యేక రైతు సంఘాల నిర్మాణాన్ని ఎన్నడో గుర్తించింది. కాని యిక్కడ చూడవలసినది, రంగాగారి ఎత్తులను గాంధీజీ గుర్తించి, కాంగ్రెసు పేరుతో ఆయన ఏర్పరచబోయే రైతుసంఘాలకు చేయూత నివ్వకపోవడం అన్న విషయం మాత్రమే.

రంగాగారు గాంధీజీతో ఎట్లాగైనా "ఊ" అనిపించాలి. అందుచేత "మేము కాంగ్రెసులోకి వస్తాముగాని అధికారం కొరకూ, పదవులకొరకూ ప్రాకులాడము. మమ్ములను అహమ్మదాబాదు కార్మికసంఘాన్ని చూసినట్లయినా చూడరాదా?" అని అడిగాడు. అంటే రైతుసంఘమనేది ఒకటి పెట్టినా, పూర్తిగా కాంగ్రెసు నాయకత్వానికీ, శిక్షణకూ లోబడి వుంటామన్నాడు. అయినా గాంధీజీ "తింటేగాని రుచి తెలియదు. నాభయాన్ని నేను వెల్లడించాను, దాన్ని పోగొట్టవలసిన బాధ్యత నీది. అహమ్మదాబాదు కార్మికసంఘపు నమూనాపై నీసంఘాన్ని నిర్మించవచ్చు. ఆకార్మికసంఘ సభ్యులందరూ కాంగ్రెసులో సభ్యులే. కాంగ్రెసు శిక్షణకు లోబడి వారుంటున్నారు. అయినా వారు కాంగ్రెసులోనూ, మునిసిపాలిటీలోనూ ఒక శక్తిగా వున్నారు. నీవు ఆంధ్రకు మాత్రమే కట్టుబడి వుండాలి; రైతులందరూ కాంగ్రెసులో సభ్యులైవుండాలి. సభ్యులను జేర్పించుటలో ఉద్దేశ్యం వారిని కాంగ్రెసు అభిమానులుగా జేయుడమూ. రాజకీయంగా చైతన్యవంతులను చేయుడమూ"నని గమనించదగిన జవాబిచ్చారు. ప్రత్యేక రైతుసంఘాల పేరుతో రంగా అటూ ఇటూ మెసలడానికికూడా వీలు లేకుండా వుంటుందన్న మీదటనే గాంధీజీ రైతుసంఘ నిర్మాణానికి అంగీకరించాడు. అదైనా ఆంధ్రరాష్ట్రంలోనే.

గాంధీజీ సంభాషణలలో ఇంతగాధవుంటే, దానినంతా మభ్యపరచి, "గాంధీజీ అఖిలభారత కిసాన్‌కాంగ్రెసును నిర్మించుటకు అంగీకరించాడు" అని పచ్చిఅబద్ధం పలకడం ఏమంత పెద్దమనిషితనం?

ఆంధ్రలో రైతుసంఘాన్ని ఏర్పరచడానికి గాంధీజీ అంగీకరించినా అటూ యిటూ ఎగరడానికిమాత్రం వీలులేకుండా రంగాగారి రెక్కలు కత్తిరించబడ్డాయి. అందుచేత రెండోపర్యాయం గాంధీజీని కలుసుకున్నప్పుడు రంగాగారు ఈపద్ధతిని మార్చడానికి తంటాలుపడ్డాడు. రైతుసంఘాలను నిర్మిస్తానికి, వాటికీ కాంగ్రెసుకూ ఉండే సంబంధాలను గూర్చి రెండుప్రతిపాదనలు చేశాడు. ఒకటి. 'కిసాన్ కౌన్సిలు' లోనికి అదే హోదా గలిగిన కాంగ్రెసుకమిటీనుండి $\frac{1}{3}$ వంతు సభ్యులను తీసుకోడం. రెండవది. గ్రామాలనుండి కాంగ్రెసుకమిటీలకు ఎన్నుకోబడిన సభ్యులతోనూ, కాంగ్రెసుకు వ్యతిరేకంగాని కొంతమంది కాంగ్రెసేతర సభ్యులతోనూ, కిసాన్ కౌన్సిల్సు ఏర్పర్చడం. ఈకొత్త ప్రతిపాదనలు రెండూ కిసాన్‌సభవాదులకు అంగీకారయోగ్యముగా వుండుటకై చేసినవట కాని వీటి అంతరార్థం ఎవరికి తెలియనిది? ఆనాడు తనకు కాంగ్రెసులో స్థానములేనప్పుడు రైతుసంఘాలనే కాంగ్రెసుకు పోటీసంస్థగా నిర్మించాలని అన్నారు. ఈనాడు తన చేతులలోనుండి దాటిపోయిన విప్లవ రైతుఉద్యమాన్ని విచ్ఛిన్నంచేయడానికి ప్రతిరైతు రైతుసంఘంలో చేరటానికిముందు కాంగ్రెసు సభ్యుడుగా చేరాలని నియమముపెట్టి, మహాత్ముని, కాంగ్రెసు పేరుబలముతో పోటీ సంఘాలను పెట్టాలంటున్నాడు. మరల కాంగ్రెసుకు తన సంఘంపై సంపూర్ణ అధికారములేకుండా కొంతమందిని తన శిష్యవర్గాన్ని పెట్టడానికి కిసాన్ కౌన్సిళ్ళలో కాంగ్రెసుకు కొన్నిస్థానాలనీ, యితరులకు కొన్నిస్థానాలనీ, అనే, స్వరక్షణవిధానాన్నొకదాన్ని గాంధిగారియెదుట ప్రతిపాదించినాడు, ఈ యితరులెవరు? తనస్థానాన్ని పదిలపరిచే శిష్యకోటి. అటు కాంగ్రెసుకు సంపూర్ణాధికారము లేకుండా, యిటు విప్లవోద్యమాన్ని చీల్చుచు ఒకసంఘాన్ని నిర్మించి తన నాయకత్వాన్ని నిలపెట్టుకోవడానికి ఎంతఎత్తు వేస్తున్నాడు? ఔరా! రంగాగారు!

అందుచేతనే గాంధీజీ రంగాగారితో "కేవలం భూస్వాములు, యజమానులతో సంబంధించిన విషయములలో రైతుసంఘాలు పనిచేస్తూ రాజకీయాలను ముట్టుకోకుండా వుంటాయనీ, కాంగ్రెసు సభ్యులనే సభ్యులుగా గల్గివుంటాయనీఅంటే. సరే! దానికి సమాధానపడవచ్చుననుకున్నాను, అసలు దాని నంగీకరించడంలో నాభయాన్ని చెబుతూ, ఆ భయాలను పోగొట్టవలసిన బాధ్యత నీమీద వున్నదని చెప్పాను. కాబట్టి నీ అసలు ప్రతిపాదనకే కట్టుబడివుండు" అన్నారు. కిసాన్‌సభవాదుల అంగీకారమునకై తానీ ప్రతిపాదనలను చేశానన్న రంగా మళ్ళీ ప్లేటుమార్చి "రెండు సభ్యత్వాలుండడంవల్ల కాంగ్రెసు సభ్యులు భయపడుతూవున్నట్లుగా నాకు గట్టిగా తెలిసింది; కాబట్టి రైతుసంఘం ప్రత్యేక సంఘంగా వుండడమే మంచిదనుకున్నాము"అన్నాడు. 'తాడిచెట్టు ఎందుకు ఎక్కావురా అబ్బాయీ అంటే దూడగడ్డికోసం' అన్నట్లుగావుంది ఈ సమాధానం.

రంగాగారి యీవాదనలన్నీచూస్తే, ఏదోవిధంగా తాను ఏర్పరచే పోటీరైతుసంఘాలకు గాంధీజీముద్ర వేయించుకోవాలనే ఆవేదనపడుతున్నట్లు స్పష్టంగా గోచరిస్తుంది. తన నాయకత్వంవుండే ప్రత్యేక రైతుసంఘాలు వుండాలి; వాటికి కాంగ్రెసురక్షణవుండాలి. అందుకే కాంగ్రెసు కమిటీ సభ్యులకు $\frac{1}{3}$ వంతు స్థానమనీ, కాంగ్రెసుకమిటీలకు గ్రామాలనుండి,

ఎన్నుకోబడ్డ సభ్యులకు కొన్నిస్థానాలనీ, కాంగ్రెసేతరులకు కొన్నిస్థానాలనీ బేరాలాడటం.

ఇంతేకాదు. రంగాగారు ఆడినఅబద్ధం ఇంకోటివుంది. గాంధీజీతో తాను మాట్లాడునపుడు కాంగ్రెసు నిర్మాణాన్నిగూర్చి ఏమిచెప్పాడో చూడండి: "కాంగ్రెసే చివరకు రైతుసంఘంగా మారడానికి తగినట్లుగా మేము ప్రవర్తించగలమనే ధైర్యంమాకులేదు. మాకున్నభయంఏమిటంటే: మీరు చెప్పినప్రకారం మేం నడుచుకుంటే, మేమెంతగా నిరోధించినా స్వలాభపరులు మమ్ము దోచుకుంటారు. బిర్లా మొదలైనవారు ఈనాడు మీకు ఆశ్రయం యివ్వడానికి సిద్ధంగావుండడమూ, మీరు దానిని స్వీకరించడమూవల్ల, గొప్ప సంస్కరణలువచ్చే అవకాశంలేదు. అందుచేత మనస్సులో కొంతబాధపడినా మీరు చెప్పినప్రకారం నడుచుకోలేనని భావిస్తున్నాను." అని గాంధీజీతోచెప్పి, ఇక్కడ తానుచేసిన ప్రకటనలో (15-12-44 జమీన్‌రైతు 2వ పేజీ 3వ కాలం) చెప్పిందేమిటి? "కాంగ్రెసే రైతుసంఘంగా మారిపోవాలని మహాత్మునికోరిక. అసలు కాంగ్రెసునే రైతుసంఘంగా మార్చుకొనుట మనలాంటి రైతుసేవకుల ధర్మమనిరి. అంతటికార్యం ఈనాడు జరిగేదికాదు. పైగా తదితర వర్గాలకుకూడా అంగీకృతంకాజాలదు. కనుక జాతీయ కాంగ్రెసు సార్వజనిక జాతీయాశయాలను ప్రకటిస్తూ, స్వరాజ్యసంపాదనకై ఈనాటి తన శక్తులనన్నిటినీ వుపయోగించాలి గనుక, ప్రత్యేకంగా భారతీయులందరి అత్యధిక భాగస్థులైన రైతాంగమును స్వాతంత్ర్యపిపాసులుగా, ప్రియులుగా, యోధులుగా, సంపాదకులుగా తయారుచేయుటలో ప్రత్యేకకృషిచేస్తూ జాతీయ కాంగ్రెసుకు కుడిభుజంగా వుండుటకై ప్రత్యేక రైతుసంఘం, వుద్యమం, వుంటేనే మంచిదన్నాను. మహాత్ములు అందు కంగీకరించిరి." అని రంగాగారు ప్రకటించారు. గాంధీజీతో మాట్లాడినప్పుడేమో, కాంగ్రెసులో రైతులను దోచుకునే స్వార్థపరులున్నారనేభయాన్ని వెల్లడించాడు. బయటికొచ్చి చేసే ప్రకటనలలోనేమో, 'కాంగ్రెసును రైతుసంఘంగా మార్చకూడదు. అందరూకలసి వున్న దానినిగానే కాంగ్రెసును వుంచాలి.' అని గాంధీజీకి హితబోధ తానుచేసినట్లూ, అందుకు గాంధీజీ అంగీకరించినట్లూ, చెబుతున్నాడు. ఒకచోట చెప్పినదానిని మరొకచోట మార్చిచెప్పే విద్యను ఎంతచక్కగా నేర్చాడీయన!

గాంధీజీ రైతుసంఘాలను కాంగ్రెసు నాక్రమించుకొనుట కేర్పడ్డ సంఘాలుగా పేర్కొంటే, రంగా కొంతవరకు నిజమేనని వప్పుకుంటూ, 1929 సం॥ నుండీ తాము అట్టి అభిప్రాయాన్ని మార్చుకున్నట్లు చెప్పాడు. కాని ఇదెంతవరకు సత్యం? 1934 నుండీ కాంగ్రెసును ఆక్రమించుకోవడానికై ఈయనచేసిన చర్యలు ఏ కాంగ్రెసువాది యింతలో మర్చిపోతాడు? రంగాకు మొదటినుండీ రైతుసంఘాలపేరుతో కాంగ్రెసు నాక్రమించుకోవాలని వుండేది. కాని రైతుసంఘాలుమాత్రం దీనిని ఎన్నడూ అంగీకరించలేదు. కాంగ్రెసును—రైతుసంఘం, ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసూ, యువజన, విద్యార్థిసంఘాలు మున్నగు సామ్రాజ్యవాద వ్యతిరేకసంఘాలన్నీ కలసి స్వాతంత్ర్య సంపాదనకై పోరాడే ఐక్యసంఘటనగా నిర్మించాలని రైతుసంఘం కోరింది. కాని రంగాకుమాత్రం కాంగ్రెసును ఆక్రమించుకోవాలనే ఆలోచన వదలలేదు. 1929 లోనే తనకాభావం పోయిందన్న ఈయన 1938 లో ఏమివ్రాస్తున్నాడో చూడండి. "మనం ఈనాటి కాంగ్రెసు నాయకులను మార్చనిదే, ప్రోగ్రాముయొక్క, సిద్ధాంతాలయొక్క మూలమును మార్చనిదే, కాంగ్రెసు మంత్రివర్గాలు మనకు పూర్తిగా మేలుచేస్తాయనుకోవడం పొరపాటు. మనం ఎల్లప్పుడూ ప్రజలతో కలసివుంటూ, వారిలో విప్లవోత్సాహాన్నీ, రాజకీయ సామర్థ్యాన్నీ పెంపొందిస్తూ, దానితోబాటు కాంగ్రెసు కమిటీలను ఆక్రమించుకొనుటకు ప్రయత్నించుటద్వారానే మనం దీనిని సాధించగలం. కాంగ్రెసుకమిటీలలోని యిప్పటి కార్యనిర్వాహకులు, వర్గచైతన్యంపొందిన రైతులు కాంగ్రెసులోని కీలకస్థానాలను సంపాదించకుండా వుండడానికై చేయవలసినదంతా చేస్తున్నారు. కాబట్టి కాంగ్రెసు నాయకత్వంపైనా, ప్రోగ్రాము, పాలసీలపైనా పలుకుబడిని ప్రసరింపజేయుటకై, ఇతర మార్గములను మనం పట్టుదలతో అనుసరించాలి" అని (రైతులు-కాంగ్రెసు. అన్న పుస్తకం 30వ పేజీలో) వ్రాశారు. 1938 సం॥లో కూడా "ఇతర మార్గములద్వారా" అనగా రైతుసంఘాలబలంతో కాంగ్రెసు కమిటీలను స్వాధీనంచేసుకోవాలని బాహాటంగా చెప్పుతూనే, 1929 లోనే తనకు ఆపిచ్చ వదలిపోయిందనిచెప్పి ఎవరిని నమ్మించజూస్తున్నాడో ఈయన!

ఒక విషయాన్ని మరోవిధంగా మార్చి చెప్పడం రంగాకు కొత్తగాదు. ఆగస్టు సంఘటనలు ప్రారంభమైనతరువాత విధ్వంసక చర్యలను నడుపడంద్వారా చిరకాలంనుండీ దేనికై తాను కాచికూర్చున్నాడో ఆ కాంగ్రెసు నాయకత్వంవచ్చి ఒళ్లోపడుతుందని ఆశించాడు. కడపజిల్లా వెళ్ళి అక్కడ వర్కర్లతో "రైలుపట్టాలు పీకడం, తంతితీగెలు తెంచడం మున్నగు కార్యక్రమం గాంధీజీయే చెప్పాడు" అనిచెప్పి వారిని నమ్మించాడు. గాంధీజీపేరు చెప్పుకుంటేనేగాని తనమాటల నెవ్వరూ నమ్మరాయె మరి!

20 సం॥ల నుండీ ఆంధ్ర రాజకీయాలలో రంగా ఆడుతున్న నాటకాలు తెలియని కాంగ్రెసువాదిలేడు. తిరిగి ఈనాడు ఈయన కిసాన్ కాంగ్రెసుపేరుతో మరొకనాటకాన్ని ఆడబోతున్నాడు. ఇందుకు గాంధీజీని అడ్డంపెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు. పచ్చి అబద్ధాలతో కథను ప్రారంభించాడుగాని ఫలించలేదు. ప్యారీలాల్‌గారి ప్రకటన ఈయనబండారాన్ని బయటపెట్టింది. వెంటనే వార్ధా పరుగెత్తుకువెళ్ళివచ్చాడు. మళ్ళీ ఏమి ప్రారంభిస్తాడో జాగ్రత్తగా గమనించాలి.

సోదర కాంగ్రెసువాదుల కొకమనవి. గాంధీజీ ఆంధ్రలో రైతుసంఘాలను పెట్టుటకంగీకరించాడుగదాయన్న ఉద్దేశంపడవచ్చు. ఆంధ్రలో లక్షాడెబ్బదిఅయిదువేల సభ్యత్వంతో అన్ని జిల్లాలకు వ్యాపించి మహోదృతంతో ముందుకు సాగిపోతున్న రైతువుద్యమాన్నిగూర్చి గాంధీజీతో చెప్పనేచెప్పకుండానూ, రైతుసంఘంనుండి తాను పారిపోయి తిరిగి యిప్పుడు పోటీరైతుసంఘాలను పెడుతున్న భాగవతాన్ని చెప్పకుండానూ రంగా దాచాడు. ఈగాథఅంతా గాంధీజీకేమితెలుసు? ఏది ఏలాగైనప్పటికీ గాంధీజీ ఎంత సంకోచిస్తూ దీనికంగీకరించాడో సంభాషణలే వ్యక్తపరుస్తున్నాయి. అంతేకాదు. ఈనాడు ఆంధ్రలో పోటీరైతుసంఘాలను పెట్టడమంటే, ఆంధ్రరాష్ట్ర రైతుఉద్యమాన్ని దెబ్బకొట్టడానికై రంగా వేసే ఎత్తులకు సహాయపడడమన్నమాట. అందరంకలసినిర్మించి, యింతవరకూ బలపరుస్తూవచ్చిన రైతుఉద్యమాన్ని విచ్ఛిన్నంజేయడమన్నమాట. ఇది రైతుఉద్యమాన్ని పెంపొందించడమూకాదు. కాంగ్రెసును బలపరచడమూ కాదు. కాబట్టి పోటిరైతుసంఘాలనుపెట్టే ప్రయత్నములనుండి రంగా, కళేశ్వరరావుగార్లను మరల్చుటకై పాటుపడవలసినదిగా కోరుచున్నాము.



# ఆహారసమస్య

## రంగాగారి నినాదాల బండారం

యుద్ధంమూలంగా మనదేశానికి వచ్చే బియ్యపు దిగుమతులు ఆగిపోవడంతో మన ఆహారపరిస్థితి క్లిష్టరూపం ధరించింది. మనదేశంలోనే పండేపంట సక్రమంగా ప్రజలకు అందకుండా దొంగమార్కెట్లలోకి పోవడంతో బెంగాలు, ఒరిస్సా, విశాఖ మొదలైనచోట్ల విపరీతమైన కరువుకాటకాలు సంభవించాయి. మనదేశంలో పండే పంటను సక్రమమైన పద్ధతులద్వారా సేకరించి, సరియైన పంపకం రేషనింగూ, కంట్రోలు మున్నగు పద్ధతులద్వారా ప్రజానీకానికి ఆహారాన్ని అందజేస్తే కరువుకాటకాలబారి బడకుండా ప్రజానీకాన్ని రక్షించుకోవచ్చు. అందుచేతనే ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం ప్రభుత్వమే ధాన్యసేకరణ చేయాలనీ, పట్టణాలలో రేషనింగూ, కొరతప్రాంతాలలో పంపకం సరిగాచేయాలనీ ఆందోళన చేసింది. ధాన్యసేకరణా, పంపకం జయప్రదం కావాలంటే, రైతుల సహకారం ఎంతైనా అవసరమనీ, అందుకుగాను రైతుల ధాన్యమునకు న్యాయమైనధర అనగా బస్తా 1 కి పురిసద్దనే రు 11-0-0 లు చొప్పున నిర్ణయించాలనీ, రైతులకు నిత్యజీవితావసర వస్తువులనూ, వ్యవసాయ పనిముట్లనూ కంట్రోలు ధరలకే విరివిగా అందజేయాలనీ కోరింది. ఈ పదకొండు రూపాయలధర యిటు ఉత్పత్తి దారులనూ, అటు కొనుగోలుదారులకూకూడా న్యాయమైనధర యని చెప్పింది.

ఇక ఆహారసమస్యా పరిష్కారానికై రంగాగారిచ్చిన నినాదాలేమిటి? ఆ నినాదాలు సోదర రాయలసీమ ప్రజలకింత ఆహారాన్ని అందించేవేనా? కరువుకాటకాలతో అల్లాడుతున్న విశాఖసోదరులకింత గంజిపోసేవేనా? కాదు. ముమ్మాటికీ కాదనేచెప్పాలి. ఎందువల్లనంటే ఆ నినాదాలు ఆహారసమస్యను పరిష్కరించడానికి తోడ్పడవు సరిగదా. పైపెచ్చు ఆహారసంక్షోభాన్ని తెచ్చిపెట్టేవిగా వున్నాయి. ఎందువల్ల అలావున్నాయో తెలుసుకోవడానికై రంగాగారి నినాదాలను ఒక్కొక్కదానిని పరీక్షించి చూదాం. అప్పుడుగాని వారినినాదాల అసలురంగు బయటపడదు.

## రేషనింగు, ధాన్యసేకరణ—రంగాగారి అవకతవక నినాదాలు

రంగాగారు యిటీవలజరిగిన ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలకువెళ్లుతూ కాశీబుగ్గ మీటింగులో పాల్గొన్నారు. కరువు పరిస్థితులను సమీక్షజేస్తూ

జిల్లా అంతటా పట్టణాలలోనూ, పల్లెటిప్రాంతాలలోనూకూడా రేషనింగు ప్రవేశపెట్టాలన్నారు. తరుగుప్రాంతాలలోని ప్రజలకు రోజు 1కి ప్రతి వ్యక్తికి ప్రస్తుతంయిస్తున్న 40 తులాల రేషను చాలదనీ 60 తులాలైనా యివ్వాలనీ చెప్పారు. ఇక ఈయన అనుచరులు 60 తులాలుకూడా కాకుండా 80 తులాలు కావాలని కోరుతూ గురువుకుమించిన శిష్యులమనిపించుకొన్నారు. అక్కడ అలాచెప్పుతూ అదనపు జిల్లాలైన కృష్ణా, గోదావరి, గుంటూరు, నెల్లూరు మున్నగు జిల్లాలలో రంగాగారు చెప్పినదేమిటి? ప్రభుత్వం ధాన్యాన్ని రిక్విజిషన్ చేసేటప్పుడు రైతుకుటుంబాలలోని ప్రతివ్యక్తికీ సంవత్సరానికి 9 బస్తాల చొప్పున భోజనానికీ, వ్యవసాయ ఖర్చులకుగాను య 1కి 6 బస్తాల చొప్పునా మినహాయించి మిగతా ధాన్యాన్నిమాత్రమే తీసుకువెళ్ళాలన్నాడు. ఈ లెక్కలప్రకారం మినహాయిస్తే ఇక ప్రభుత్వం సేకరించేదేముంటుంది? తరుగుప్రాంతాల ప్రజలకు పంపేదేముంటుంది? సున్నాకు సున్నా. హళ్ళికి హళ్ళియేగా! అలాగైతే తరుగుప్రాంతాలలోని ప్రజలకు 80 తులాల రేషను ఎక్కడినుండి వస్తుందనో వీరి అభిప్రాయం. లేదా తరుగుప్రాంతాలలో 80 తులాల రేషనుయిస్తే మిగులుప్రాంతాలలో మనిషి 1కి 9 బస్తాలు భోజనానికి, య 1కి 6 బస్తాలు ఖర్చులకూ వదలడమెట్లా సాధ్యమవుతుందనుకుంటున్నాడో పాపం ఆచార్యరంగాగారు. ఏప్రాంతాని కాప్రాంతంలో ఆయనయిచ్చే నినాదాలు విడివిడిగాచూస్తే బాగానే కనుపించవచ్చు. కాని రెండు నినాదాలనూ కలిపిచూస్తే తెలుస్తుంది వాటి బండారమంతా. సగటున ఒక్కొక్క వ్యక్తికి సంవత్సరానికి ఎంత ఎక్కువగా లెక్కవేసిచూచినా 5 బస్తాలు భోజనానికి సరిపోతవే! యకరం 1కి 3 బస్తాలు ధాన్యరూపేణా అయ్యేఖర్చులకు చాలునే! అలాంటప్పుడు రంగాగారు మనిషి 1కి భోజనానికి 9 బస్తాలూ, వ్యవసాయఖర్చులకు య 1కి 6 బస్తాలూ కోరడం హాస్యాస్పదముగాదా? ధాన్యసేకరణ విధానాన్నే భగ్నపరచుటకాదా? ఆవిధంగా సోదర విశాఖ, రాయలసీమ ప్రజలకు ద్రోహం చేయడంకాదా?

## నోట్లముమ్మరం (ఇన్‌ఫ్లేషన్) ద్వారా ధాన్యానికి అధికధరలా ?

ఇక ధాన్యం ధరలను కంట్రోలు చేయకూడదనీ, ఇతర వస్తువుల ధరలతోబాటు వీటి ధరలుకూడా యధేచ్ఛగా పెరగాలనీ వీరివాదం. పేరుకు



బస్తా 1కి రు 12 ల చొ॥న కనీసధర నిర్ణయించాలని వీరంటున్నారేగాని అంతటితో సరిపోతుందనికాదు వీరి భావం. ది 10-12-44 తేదీన నెల్లూరు జిల్లా ధాన్యం ఉత్పత్తిదారుల సభలో రంగా ఇలా అన్నాడు. "దేశంలో యితర వస్తువులధరలు ఎదిగిపోతున్నంతవరకూ, బ్లాక్ మార్కెటు నిర్నిరోధంగా సాగుతున్నంతవరకూ, కూలీలయొక్క, అధికారులయొక్క జీతాలు యిప్పుడున్నట్లే వున్నంతవరకూ, వీటన్నిటికి అనుగుణ్యంగా ధాన్యం ధరలు వుండాలి" అన్నాడు. ధాన్యం ధరలను, వాటి కనుగుణ్యంగా యితర వస్తువుల ధరలన్నూ కంట్రోలుచేసి, సక్రమంగా రైతుల కందజేయాలనిగాదు వీరు కోరేది. ఇతర వస్తువులతోబాటు ధాన్యంధర పెరగాలని వీరుకోరేది. అంతేగాదు, ధాన్యం ధరలు ఇతర వస్తువుల దొంగమార్కెటు రేట్లకు అనుగుణ్యంగా వుండాలట. ఇది యే దేశభక్తుడైనా కోరవలసినదేనా? వస్తువుల ధరలను కంట్రోలు చేయించడానికీ, ప్రజలనందరినీ సమీకరించి దొంగమార్కెటును అరికట్టి వస్తువులను ప్రజలకు విరివిగా అందజేయించడానికీ, ప్రజాఉద్యమమును, చైతన్యమును యెక్కువజేసి దొంగ వ్యాపారాన్ని నిర్మూలించడానికీ, ప్రతి దేశభక్తుడూ కృషిజేయాలి. దొంగ వ్యాపారాన్ని అరికట్టాలనేగదా గాంధీజీ తహతహలాడిపోతున్నది. ఈసందేశమేగదా మననాయకులు మనకిస్తున్నది. రంగాగారుమాత్రం ఇందుకు వ్యతిరేకమైనమార్గం తొక్కుతున్నారు. విచిత్రమేమోగాని యీ దేశభక్తుని నోటివెంట ఒక్కమారైనా దొంగమార్కెటు నరికట్టాలని రాలేదుగదా? భారమంతా ప్రభుత్వానికివదలివేసి దొంగమార్కెటు ధరలతోపాటు ధాన్యంధరలు పెంచమంటున్నాడీ దేశభక్తుడు. ధాన్యం ధరల కనుగుణ్యమైన ధరలకే ఇతర వస్తువులన్నీ రైతుల కందించుటకై దొంగమార్కెట్టు నరికట్టాలని కోరాలిగాని, దొంగమార్కెటు ధరతోబాటు ధాన్యంధర పెంచాలని కోరితే ఎలా? ధాన్యంధరలూ, యితరవస్తువుల ధరలూ ఒకటికొకటి పోటీగా పెరుగుతూపోతే వచ్చే దుష్ఫలితాలనుగూర్చి విచారించాడా యీ ఆర్థికశాస్త్రవేత్త? ఇదేనా ఈ దేశభక్తుడు చూపించే ఆహారసమస్యా పరిష్కారమార్గం?

ది 6-1-45 న గుడివాడలో జరిగిన ధాన్యం వుత్పత్తిదారుల సభలో బస్తా 1కి రు 12 ల కనీస ధర నిర్ణయించడం ఏమంత గొప్ప విషయం కాదన్నాడు. ధాన్యంధరలు పెరగాలనే యీ నినాదంతోపాటు భోక్తలకు చవుక తిండిని అందజేయాలంటున్నారు రంగాగారు. ఇందువల్ల వచ్చే నష్టాన్ని ప్రభుత్వమే భరించాలట. నినాదం వినేవారికి చాలా బాగానే కని

పిస్తుంది. కాని దీనిలోని లోతుపాతులను పరిశీలించిచూస్తే ఆచరణ సాధ్యమైనదీ కానిదీ వెంటనే తెలిసిపోతుంది. ప్రజలలో కొనుగోలుశక్తి పూర్తిగా పడిపోయి కరువుకాటకాలతో అలమటిస్తున్న యే ప్రత్యేక ప్రదేశములోనో, ప్రభుత్వాన్ని చవుకతిండి అందజేయమనవచ్చు. అది ఆచరణ సాధ్యము కూడా. అంతేగాని భారతదేశమంతటా అన్నిరకాల ధాన్యాలువాడే ప్రజలకు చవుకతిండి అందజేయాలనడం ఆచరణ సాధ్యంకానిది. ధరల విషయం చూస్తే ఇప్పటికే చాలా ప్రాంతాలలో ధరలు కొనుగోలుదార్లకు అందుబాటులో లేవు. అటువంటప్పుడు ఇటు ఉత్పత్తిదారుల ధాన్యం ధరలను బాగా పెంచి, అటు కొనుగోలుదార్లకు చవుకతిండిని అందజేయాలంటే ఎన్నివేల కోట్ల డబ్బుకావాలో చూడండి. ఇన్ని కోట్లూ ఎక్కడినుండి తేవాలి. మనజాతీయ ఆదాయములో ఈ మొత్తమునకు సరిపడ మిగులున్నదా? లేక పన్నులద్వారా వసూలు చేయాలనా రంగాగారి అభిప్రాయం? కాదు. ఇవి ఏవీ కానేకాదు. ప్రభుత్వం యుద్ధానికి కావలసిన కోట్లకొలది మొత్తానికి సరిపడా నోట్లను కావలసినదానికంటె అధికంగా చెలామణి (Inflation) చేస్తున్నప్పుడు యింకా కొన్ని నోట్లువేసి యీ ఖర్చును భరించరాదా అంటాడు రంగా. ఇప్పటికున్న నోట్లముమ్మరం (Inflation) వల్లనే అనేక దుష్ఫలితాలకు గురి అవుతున్నాం. ఇక కాగితాలేకదా ఇంకా కొన్ని అచ్చొత్తించి యివ్వరాదా అన్న తెలివితక్కువ వాదనకూ, రంగాగారి వాదనకూ భేదమేమో పాఠకులు గ్రహించాలి. ఈ హద్దూపద్దూలేని నోట్ల చెలామణివల్ల ఆర్థిక సంక్షోభం తీవ్రతరమై ఎన్నో వేల కుటుంబాల విచ్ఛిత్తుకు దారితీయవా? ఇదేనా రంగాగారు కోరేది? దీనివల్లనేనా రైతుల ఆర్థిక స్థితిగతులు బాగుపడేది? ఈ అర్థంలేని నినాదాలతో రైతులను ఆకర్షించాలని ఈయన ఎత్తు; ఈవాదం యింతతోనే ఆగలేదు. కృష్ణాజిల్లా ధాన్యం ఉత్పత్తిదారుల సభలో చేసిన తీర్మానంలో యిట్లు కోరబడింది.

“వైస్రాయి తన కలకత్తా ఉపన్యాసంలో 1945 లో జరుగబోవు యుద్ధమునకు నోట్లముమ్మరం యింకా హెచ్చువచ్చునన్నారు. ఈ ఇన్ఫ్లేషనుతో ఇతరవస్తువుల ధరలు హెచ్చుతాయి. అట్టి పరిస్థితులలో ఈ సభలో ప్రస్తుతం కోరిన బస్తా 1 కి రు 12 ధర చాలదు. ఇతరవస్తువుల ధరల పెరుగుదలతోపాటు ధాన్యంధరనుకూడా పెంచాలి” అని కోరారు. ఇదే వుద్దేశాన్ని ది 7-1-45 న అల్లూరు ధాన్యం ఉత్పత్తిదారుల సభలో రంగా ఇట్లు చెప్పారు. “యుద్ధం పూర్తిఅయ్యేదాకా ఇన్ఫ్లేషను, దానితో



ధరలు పెరుగుదలా జరుగుతూ ఉండేదే. కాబట్టి ధాన్యంధరకూడా వీటితోపాటు పెరుగుతూవుండాలి” అన్నారు. ఒకవైపున ధాన్యం కొనుగోలుదార్లకు చవుక తిండిని అందజేయడానికై కావలసిన మొత్తాన్ని పూడ్చడానికై నోట్లు చెలామణి చేయమంటున్నారు. రెండోవైపున అదనపు నోట్ల చెలామణితో ఇతరవస్తువుల ధరలు పెరుగుతాయి కాబట్టి వీటికి అనుకూలంగా ధాన్యంధరలు పెరగాలంటున్నారు. ఈ విధంగా పెరుగుతూ పోతే ఇక ఈ విషచక్రంలోనుండి బయటపడేదెలా? ఎంతవరకూ ఇట్లా పెరుగుతూ పోవాలని ఈయన ఉద్దేశ్యం? ఇదేవిధంగా ధరలు పెరుగుతూ సరుకులన్నీ దొంగమార్కెట్లలోకిపోతూ, తిరిగీ అంతూపంతూ లేకుండా ధరలు పెరుగుతూ, ప్రజాజీవితాన్ని, ఆర్థిక పరిస్థితినీ, జాతీయ ప్రతిఘటనా శక్తినీ చిన్నాభిన్నంచేసివైచిన చీనాదేశపు స్థితిగతులను మనం చూస్తున్నాం.

చైనాలో ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. 1937 వ సం॥రం నాటి ధరలకంటె 415 రెట్లు పెరిగాయి 1944 జూన్ నెలలో చుంకింగ్ నగరంలో కొన్ని వస్తువులధరలు చూస్తే యిది బోధపడుతుంది.

| | | | |
|---|---|---|---|
| టోపీ | ఖరీదు | 650 | రూపాయలు |
| చెప్పులజత | ,, | 250 | ,, |
| సారాబుడ్డి | ,, | 2400 | ,, |
| ఒకపౌను వెన్న | | 230 | ,, |

ఇలాంటి విషమ పరిస్థితులే మనదేశంలోగూడ అధికధరలు కావాలనే రంగాగారివాదం నెగ్గితే యేర్పడతాయి.

## అధికధరలకొరకు ధాన్యాన్ని దాచివేయాలట!

ఇక తనుకోరే ఎక్కువధరలను ఎలా రాబట్టుకోవాలీ అనేదానికి రంగాగారు తన ఈడ్పుగల్లు ఉపన్యాసంలో ఈ క్రిందిమార్గం చూపారు. “కార్మికులు తమ హక్కులకొరకు సమ్మెచేస్తారు. రైతులు తమకు ఎక్కువధరలు రాబట్టుకోవాలంటే ధాన్యాన్ని విడుదలచేయకుండా బిగబట్టాలి. ప్రభుత్వం లొంగివచ్చేటట్లు ఇదొక్కటే రైతుల చేతులలోని ఆయుధం” అన్నారు. ది 6-1-45 తేదీన గుడివాడలో జరిగిన కృష్ణాజిల్లా ధాన్యం ఉత్పత్తిదారుల సభలో రంగా దీనినే ఈ విధంగా వివరించాడు. “ధాన్యానికి ఎక్కువధర రాబట్టుకోలేక పోతున్నారంటే, ఆ బలహీనతమీదే కృష్ణాజిల్లాలో 76 మిల్లులున్నాయి, ప్రభుత్వం ఈ 75

మందికి జడిసి, వారిని తృప్తిపరుస్తూ, రైతులను మీమీద సవాలు చేస్తున్నది. లక్షలాదిగావున్న మీరు తలుచుకుంటే మీకోర్కెలకు కాదనే వారెవరు? మీకు బుర్రమీసాలున్నవే కాని, వాటిల్లో పసలేదు. పసఉంటే మీరు ఇలాగా ఉంటారా" అంటూ వారిని యింకా యిలా రెచ్చగొట్టాడు. "మీరంతా వ్యవసాయమును వదలిపెడితే మీకుఉద్యోగములనిచ్చి పోషించే వ్యక్తి ఎవరుండగలుగుతారు. కాబట్టి మిమ్ములను తృప్తిపరచనిదే గవర్నమెంటుకాదుగదా, ఏశక్తీ మీఎదుటనిలువజాలదు మీరు మూకీభావంవీడండి. వీడి ధాన్యంబిగబట్టి హెచ్చుధరలు పొందండి" అని రైతులను రెచ్చగొట్టడానికి ప్రయత్నించాడు. ఔరా! ఇదా రంగాగారు సూచించేమార్గం. కరువు బాధితులైన విశాఖప్రజలకు, రాయలసీమ సోదరులకు రంగాగారు ఆహారం సప్లయిచేసే ఈవిధంగానేనా? ధాన్యం బిగబట్టితే కలిగే దుష్ఫలితాలు రంగాగారికి తెలియదూ? తెలిసియేనా ద్రోహానికి వడిగట్టడం? విశాఖప్రజలను వారిగతికి వారిని వదలివేయమనా వీరివాదన? విశాఖ ప్రజలముందు పల్లెటిప్రాంతాలలోకూడా రేషనింగ్ పెట్టాలని చెప్పాడుగదా! ప్రభుత్వమిస్తున్న రేషన్ చాలదనీ, ఒక్కొక్కవ్యక్తికి రోజుకు 60 తులాలైనా లేనిదే ఎలా జీవించడమంటున్నాడే! అక్కడ ఆమాటలు. ఇక్కడ అదనపు జిల్లాలలో ఎక్కువధరలు సంపాదించడానికై ధాన్యం బిగబట్టమని రైతులను రెచ్చగొట్టడమూనా? ఏరోటివద్ద ఆపాట పాడడమా! ఏయెండకాగొడుగు పట్టడమా? ఇవేనా వీరి రాజకీయాలు? ఈ నినాదాలతోనేనా రైతులను సమీకరించేది? వారికి సేవచేసేమార్గమిదేనా? దినదిన ప్రవర్ధమానముగా పెరుగుతున్న ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాన్ని, రైతుఉద్యమాన్ని ఎదుర్కోవాలని ఎన్ని అగచాట్లు పడుతున్నాడు రంగాగారు!

ఇంకా వీరి ధర్మవచనాలను మరికొన్నిటిని చూదాం. తన గుడివాడ ఉపన్యాసంలో "బస్తా 1కి రు 12 ల ధర ఏమంత పెద్దవిషయంకాదు. నేడు పంజాబు ప్రభుత్వాన్ని చూడండి. ఒకప్పుడు మన శక్తికన్నా, ఏడడుగులు వెనుకవేసియున్న ప్రజానీకము మణుగు బియ్యమునకు రు 13-8-0 లు సంపాదించుకుంటున్నారు. మనకంటేనో రు 8-2-3 లు వచ్చేటప్పటికి తాతలు దిగివస్తున్నారు" అన్నారు. వీరి భావంఏమిటి? పంజాబులో బియ్యానికి రు 13-8-0 లు ధర నిర్ణయింపబడడంవల్ల ప్రజానీకం ఎన్నికష్టాలకు గురికావలసివచ్చిందో వీరు గమనించారా? ప్రజాసామాన్యానికి అందుబాటులోలేని ధరలను నిర్ణయించడంవల్ల ఎక్కువగా



లాభాలు పొందుతోంది జమీందారులూ, భూస్వాములూ, వర్తకులూ మాత్రమే. మామూలు రైతాంగానికి మేలుచేయాలనికాదు బాధ్యతారహితమైన యూనియనిస్టు మంత్రివర్గం అలాంటి ధరలను నిర్ణయించింది. బాధ్యతగలిగిన ప్రజామంత్రివర్గమేకనుక అయితే పంజాబు మంత్రివర్గం బెంగాల్‌లో లక్షలాది ప్రజలు కరువు కాటకాలతో మరణిస్తోంటే, తన రాష్ట్రంలోని మిగులుధాన్యాన్ని పంపకుండా బెంగాల్‌లోవున్న దొంగ మార్కెటుధరలు తమకిస్తేనేగాని ధాన్యాన్ని ఎగుమతిచేయమని బిగుసుకు కూర్చుంటారా? తమ రాష్ట్రంలోనే ధాన్యాన్నికొనలేక అనేక లక్షలమంది బీదప్రజలు అవస్థలుపడుతోంటే ధరలు తగ్గించడానికి కష్టపడకుండా కేంద్ర ప్రభుత్వానికికూడా ఎదురుతిరుగుతారా? వేవెలువెళ్ళి వత్తిడిచేస్తేనేగాని కంట్రోలుకు—అదైనా ప్రజానీకానికి అందుబాటులోలేని ధరలకుగాని వప్పుకోలేదే పంజాబు ప్రభుత్వం? అట్టి ప్రభుత్వం రైతుల, ప్రజలమేలుకోరే ప్రభుత్వమా? ఇంకా రంగాగారు 7-1-45 తేదీన అల్లూరులో ఏమన్నాడో చూడండి. "పంజాబులో ప్రజాప్రతినిధుల ప్రభుత్వం వుండబట్టి వారు తమ రైతుల బియ్యానికి మణుగు 1కి రు 13-8-0 ధర యిప్పించగలిగారు. మనకు అడ్వయిజర్ల పరిపాలన" అంటున్నాడు. పంజాబులోది ప్రజాప్రభుత్వమా? ఎంత సాహసం! దానిలో కాంగ్రెసువారుగానీ, లీగువారుకానీ లేరని ఆయనకు తెలియదా? పంజాబులోని ఖిజార్, ఛోటూరాంల మంత్రివర్గం జమీందార్ల, భూస్వాముల, సాహుకార్ల ప్రభుత్వమని లోకమంతటికీతెలిసిన విషయమేగదా? ఇప్పటికిఅనేకవందలమంది దేశభక్తులపై నిర్బంధాజ్ఞలు జారీచేయడం, కాంగ్రెసు యం యల్ ఏ లను శాసనసభలకు హాజరుకాకుండాచేయడంనిత్యకృత్యమేకదా వారికి? ఇటీవలనేకదా కాంగ్రెసు సభలుగానీ, సమావేశాలుగానీ జరుగరాదని 140 ప్రాంతాలలో నిషేధిస్తూ ఆజ్ఞలు జారీచేసింది? ఈవిధంగా ప్రజల, ప్రజానాయకుల వాక్సభా స్వాతంత్ర్యములకుకూడా విఘాతంకలిగిస్తున్న మంత్రివర్గాన్ని ప్రజాప్రభుత్వమంటే ఎవరు నమ్ముతారు? అందుకేగదా పంజాబు అసెంబ్లీలోని కాంగ్రెసువాదులు-ముస్లింలీగు-కమ్యూనిస్టులూకలిసి ఐక్యతతో యూనియనిస్టు మంత్రివర్గాన్ని ఎదుర్కొంటున్నది? అక్కడి కాంగ్రెసునాయకులు పంజాబుమంత్రివర్గాన్ని జమీందారీ మంత్రివర్గమంటూంటే, ఇక్కడ రంగాగారు ప్రజాప్రభుత్వమంటున్నారు. ఇ తకన్నా పచ్చిఅబద్ధం ఇంకేమి కావాలి? ఇలాంటి అబద్ధాలతో ప్రజలను మోసపుచ్చజూడడంవారికి నిత్యకృత్యమై పోయింది.

## బెంగాలుకరువు – రంగాగారుచూపెట్టే కారణాలు

ఇక బెంగాలు కరువునుగూర్చి రంగాగారుచెప్పే కారణాలుచూదాం తన గుడివాడ ఉపన్యాసంలో "క్రిందటి సంవత్సరం బెంగాలులోనేమి. పలుయితర ప్రాంతాలలోనేమి 75 లక్షలమంది ప్రజలు క్షుద్బాధితులై చచ్చారంటే కారణమేమైయుంటుంది? అన్నంలేకనా? కాదు. అచ్చట పండించేరైతులులేకనా? కాదు. భూమి ఒక్కసారిగా నిస్సారమైపోయిందా? కాదు. కారణమేమంటే, ప్రభుత్వం మన ధాన్యం సేకరణజేసి. మన మొఖాన చిత్తుకాగితాలు పారవేసింది" అన్నారు. అసలు బెంగాలుకరువు దొంగవర్తకుల, నల్లవ్యాపారస్థుల, విపరీత లాభాపేక్షవల్ల వచ్చింది. ప్రభుత్వం ధాన్యసేకరణచేయకుండా నిర్లక్ష్యంచేసింది. కొత్తపంటలలో చవుకధరలకు ధాన్యాన్నంతా చేజిక్కించుకొన్నారు వ్యాపారస్థులు. నెమ్మది నెమ్మదిగా ధరలను పెంచారు. కంట్రోలు ఎగురగొట్టించారు. మణుగు బియ్యం ధర రు 100-0-0 లకు పోయింది. దొంగమార్కెటులోనేగాని యితరత్రా బియ్యం దొరుకలేదు. ప్రజలు ఆకలిమంటలతో అల్లాడి లక్షలాది చచ్చిపోయారు. ఈవిషయాన్ని సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీ వారూ, కాంగ్రెసు నాయకులూ మొదలగువారంతా చెప్పారు. ప్రభుత్వం ధాన్యసేకరణచేయకుండా మార్కెటును దొంగవ్యాపారుల చేతులలో పెట్టబట్టే కరువువచ్చిందనీ, బెంగాలుకరువు మానవులుసృష్టించిందనీ అందరూ ముక్తకంఠంతో చెబుతూంటే, రంగాగారు చెప్పేదేమిటి? ప్రభుత్వం ధాన్య సేకరణ చేయబట్టే బెంగాల్‌కరువు వచ్చిందంటాడు. యదార్థాన్ని, పిన్న పెద్దలు పదుగురూ చెప్పినదానినికూడా కాదని బుకాయిస్తున్నాడు. ఇక బెంగాలు కరువుకు ఈయన చెప్పేకారణాలతో దొంగవ్యాపారమనేది లేనే లేదు. దీనినిబట్టి తెలుసుకోవచ్చు రంగాగారి నిజరంగు. కాంగ్రెసు దేశభక్తులూ, రైతుజనసామాన్యం, ఇలాంటి అవకాశవాదుల నినాదాలను వ్యతిరేకించాలనీ, బట్టబయలుచేయాలనీ కోరుతున్నాం.

## వడ్లకు గోధుమలు పోటీయా? రంగాగారి కుతర్కం

రంగాగ్రూపు రాజకీయాలు ఊసరవెల్లి రంగులవలె నిమిష నిమిషానికి మారుతూవుంటాయి. ఉదాహరణకు ధాన్యం ధరలు పెంచాలనే వీరి వాదనలు చూచాము. మొదట్లో అసలు కంట్రోలు వుండనేకూడదన్నారు. పిమ్మట బియ్యం ధరలు పెరిగితే మాకేం, వడ్లకు ధరలు పెరగాలన్నారు.



కొంతకాలమైన పిమ్మట దొంగమార్కెటులో బియ్యమునకు హెచ్చుధరలు వస్తూంటే, ఆ ధరలు మాకుమాత్రం గావద్దా? అన్నారు. కొద్దిరోజులు గడిచిన తరువాత ఇప్పటి బియ్యం ధరల ప్రకారం రు 12/- లు యివ్వాలన్నారు. ఇప్పుడో రంగాగారు రంగంలోకి ఉరికి "రైతులకు సబ్సిడీ ఇవ్వాలి" అంటున్నారు. "రైతులకు న్యాయమగు ధరలు, భోక్తలకు చౌక తిండి" అనే ఆకర్షణీయమగు నినాదంతో ఊరూర ఉపన్యాసాలిస్తున్నారు.

అయితే నిజంగా ఈయన 'భోక్తలకు చౌకతిండి' కోరుతున్నాడా అంటే. క్రియారూపానికి వచ్చేసరికి వట్టిదే. ఈనాడు మన రాష్ట్రంలో సుమారు 80 లక్షల ప్రజలకు రేషనులో ఒకభాగంగా ($\frac{1}{6}$ వ వంతు) గోధుమలు యివ్వబడుతూ ఉంటే, అవి చౌకగా వీరికందజేయ బడుతున్నాయని వీరు వాపోతున్నారు. ఇదేనా ఈ దీనజన బాంధవుని ప్రజాసేవ! ప్రజలకు చౌకగా తిండి అందజేయడం వీరికి కష్టంగా వుందా?

ఈనాడు మన రాష్ట్రంలో పరిస్థితులేమిటి? మన రాష్ట్రంలో వుండే ప్రజలకు సరిపడు ధాన్యం మన రాష్ట్రంలోనే పండుతున్నాయా? పండిన పంటలు ప్రజలందరికీ ఏవిధంగా అందజేయాలి? లోటును ఏవిధంగా భర్తీ చేయాలి? ఇవి ఈనాడు ప్రతివారినీ కలవరపరుస్తున్న సమస్యలు.

మదరాసు రాష్ట్రంలో మనకు సరిపడ్డ ధాన్యం పండని సంగతి అందరికీ తెలిసినదే. అందుచే లోటును భర్తీ చేసుకోవాలి. ఏకొద్దిగానో మధ్యరాష్ట్రంనుండి తప్ప మనకు బియ్యం ఇంకెక్కడనుండీ రావు. కాబట్టి గోధుమలను దిగుమతి చేసుకోక తప్పదు. సత్తువ విషయంలో బియ్యానికి అనేకరెట్లు మెరుగు గోధుమలు. కాని రంగాగారు గోధుమలు వద్దంటున్నారు. "చౌకబియ్యం" కావాలట! ఇచ్చే చౌకగోధుమలు అక్కరలేదంటూ దొరకని 'చౌకబియ్యం' కావాలనటంలో అర్థముందా?

గోధుమలు ధనికులకూ, మధ్య తరగతివారలకూ మాత్రమేనట. గోధుమలు రేషనుగా తీసుకొనే మలబారులోని 40 లక్షల ప్రజలూ వీరి దృష్టిలో ధనికులే కాబోలు! ఎందుకండీ ఇంటువంటి కుతర్కాలు!

పోగా, వరిపంటను దెబ్బకొట్టడానికై ప్రభుత్వం గోధుమలను పోటీగా తెస్తోందట! చౌకగా అమ్ముతోందట! ఈ వాదనలో సబబేమన్నా వుందా? మనదేశంలో ధాన్యం చాలినంతలేదు. విరివిగా విదేశాలనుండి గోధుమలను దిగుమతి చెయ్యాలని లోగడ వీరేగా ఆందోళన చేసింది?

మన రాష్ట్రంలో తిండికి లోటువున్నది. కాబట్టి గోధుమలను దిగుమతిచేసి రేషనింగు ప్రకారం సప్లయి చేస్తున్నాము. నిజానికి బియ్యానికైనా, గోధుమలకైనా ఇంతెంతయినా డిమాండువుంది. మలబారులోనూ, విశాఖ, కోయంబత్తూరు జిల్లాలలోనూ, ప్రజలకు మామూలు రేషనైనా దొరుకటంలేదు. విశాఖజిల్లాలో రేషనుకోటా పెంచమని రంగాగారేగా కేకలేస్తున్నది? కాబట్టి రాష్ట్రంలో ఇంత డిమాండు వుండగా ఎట్లకూ, గోధుమలకూ పోటీ వున్నదని, అందువల్ల వడ్లధరలు పడిపోతున్నాయనీ రంగాగారు చెప్పటం పూర్తిగా తప్పు.

రంగాగారి వాదన వెనుకవున్న ఆర్థిక సిద్ధాంతం ఏమిటి? "గోధుమలు రావు, ఉన్న బియ్యం చాలవు, కొనుక్కునేవారిలో పోటీ హెచ్చి, ధరలు లేస్తాయి. రైతు బాగుపడతాడు" అని వీరి సిద్ధాంతం. డిమాండు హెచ్చి తిరిగి గింజలులేకపోతే ఎంతమంది ప్రజల కడుపులు మాడతాయో వీరు గుర్తించారా? ఈ దొంగ వ్యాపారంవల్ల రైతులూ బాగుపడరూ, తినేవారు బాగుపడరు. మధ్య దొంగవ్యాపారులు బొజ్జలు పెంచుకుంటారు. రంగాగారి సిద్ధాంతం ఇందుకు దారితీస్తుంది.

ఇప్పుడుమన రాష్ట్రంలో సరిపడ్డ ఆహారంపంటలులేక గోధుమలను దిగుమతిచేసి కొంటున్నాము. గోధుమలకు అలవాటుపడని ప్రజలలో రంగా బోటివారి ప్రచారం చాలా అపకారం కల్గజేస్తుంది. మన కర్తవ్యమేమిటంటే, గోధుమల రేషనుయొక్క అవుసరాన్ని ప్రజలకు తెలియజెప్పి వారిని ఆ గోధుమల నుపయోగపర్చునట్లు జేయుట. వడ్లధరలు పడిపోవడానికి కారణం ప్రభుత్వం ధరలు నిర్ణయించక, తానూకొనక, మార్కెటును షాహుకార్లకు వదలివేయుట వల్లనే. కాబట్టి గోధుమలవల్ల వడ్లధరలు పడిపోయాయనే దుష్ప్రచారానికి భ్రమపడవద్దని మనవి.

ప్రభుత్వం స్వేచ్ఛా వ్యాపారానికి వదలిపెట్టడంవల్లనే ధాన్యంధరలు పడిపోయాయి. ఇందువల్ల లక్షలటన్నుల ధాన్యం మిల్లుయజమానుల చేతులలోకి పోయింది. దొంగవ్యాపారుల చేతులలోకి ధాన్యంపోతే కలిగే పరిస్థితులను బెంగాలు కరువు మనకు గుర్తుచేస్తోంది. కాబట్టి ప్రభుత్వమే తగినంత ధాన్యాన్ని కొనాలని, వడ్లబస్తా 1 కి రు. 11 లు యివ్వాలనియూ కోరాలి. ఈ విధంగానే రంగాగారి నినాదాలు "రైతులకు న్యాయమగు ధర, భోక్తలకు చౌకతిండి" లభ్యంకాగలదు.

---

ప్రజాశక్తి ప్రెస్, బెజవాడ—మార్చి 1945.



# ముగింపు

ఇంతవరకు రాజకీయరంగంలోను, ఆర్థిక రంగంలోను రంగాగారి అవకాశ నినాదాలగూర్చి తెలుసుకున్నాం. రంగాగారి రాజకీయ నినాదాలు జయప్రదమవడమంటే ఆంధ్రలో యింతవరకు దేశభక్తులందరం కలసి నిర్మించిన ప్రజాఉద్యమాలు, జాతీయోద్యమము విచ్ఛినమైపోవడమన్న మాట. ప్రపంచ ప్రజలందరూ తమతమ దేశాల్లో విశాలమైన జాతీయైక్య సంఘటనలను నిర్మించుకొని ప్రజారాజ్యాలను స్థాపించుకొంటూ ముందుకు పోతూవున్న యీ సమయములో మనలో చీలికలకు తావిస్తూ మన దాశ్య శృంఖాలను బ్రద్దలుకొట్టే అవకాశాన్ని జారవిడవగలమా? మన ప్రజాఉద్యమాలను, జాతీయోద్యమాన్ని ముందుకు పోనీయకుండా విచ్ఛిన్న చర్యలకు గురిజేస్తున్న రంగా, కాశేశ్వరరావుగార్ల వినాశకరమైన రాజకీయాలను ప్రజలూ, దేశభక్తులు కొనసాగనివ్వరాదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘం, ఆంధ్రరాష్ట్ర విద్యార్థిఫెడరేషను వగైరా ప్రజాసంఘాలలో దేశభక్తులందరం జేరి ప్రజాఉద్యమాల్లో అవిచ్ఛిన్న ఐక్యతను నెలకొల్పుదాం. ప్రజాఐక్యతను నెలకొల్పి ప్రజాకార్యాలను సాగించుదాం. ఇర్రిగేషను స్కీములు, వ్యవసాయ పనిముట్లు, కాల్వ మరమ్మతులు, ధాన్యానికి, సక్రమైన ధరలు సాధించుకోడానికి, అధికపంటలను పండించి ప్రజలను, దేశాన్ని రక్షించుకొనేందుకు ముందుకు అందరం ఐక్యకంఠంతో సాగిపోదాం. కాంగ్రెసు నాయకులను విడుదల చేయించి జాతీయ ప్రభుత్వ స్థాపనకు కృషిజేద్దాం. మన యీ బాధ్యతలన్నిటిని జయప్రదంగా నిర్వహించడానికి ప్రాతిపదిక యేమంటే రంగా, కాశేశ్వర రావుగార్ల రాజకీయాలకు ఆంధ్ర రాజకీయరంగంలో యేమీ స్థానంలేకుండా చేయడమె. దానికి ప్రజలందరూ పూనుకుంటారని విశ్వసిస్తున్నాను.

★

సోవియట్ చరిత్రను, నిర్మాణాన్ని,
రాజ్యాంగాన్ని, ప్రజాజీవితాన్ని,
సమగ్రంగా తెలిసికోవాలంటే

**చదవండి !**

| | |
|---|---|
| ప్రజానాయకుడు స్టాలిన్ | 1- 0-0 |
| మన లెనిన్ | 0- 8-0 |
| నేటి సోవియట్ యూనియన్ | 2- 0-0 |
| సోవియట్ స్త్రీలు | 0-10-0 |
| గుండె నిబ్బరం | 0- 8-0 |
| వీరమాత | 0- 8-0 |
| సోవియట్ విదేశాంగనీతి : భారతదేశం | 0-10-0 |
| జాతీయైక్యతకు సోవియట్ చూపే మార్గం | 0- 6-0 |
| స్టాలిన్ : జాతులసమస్య | 1- 0-0 |
| స్వాతంత్ర్య సంగ్రామం (స్టాలిన్ ఉపన్యాసాలు) | 0-10-0 |
| లెనిన్ పల్లెటూరి పేదలకు | 0- 8-0 |
| స్టాలిన్ : నిర్మాణసమస్యలు | 0- 4-0 |
| సామ్రాజ్యవాదం | 1- 0-0 |

గ్రంధాలయాలకు ప్రత్యేక తగ్గింపు ధరలు

18,000

**ప్రజాశక్తి కార్యాలయం - బెజవాడ.**

END OF
TITLE